

జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రాంత జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్
ములుగుబాబాద్

శుక్రవారం
13 నవంబర్ 2026

పేజీలు - 12

గుడికుంట చెరువు శిఖం కబ్జాకు యత్నం



రూ.3 కోట్ల సర్కారు భూమికి ఎసరుపెట్టిన హైదరాబాద్ వాసి

- హద్దురాళ్లు తొలగించి చెరువు శిఖం భూమిలో మట్టిపోసి కబ్జా
- కలెక్టర్ ఆదేశాలతో ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టిన రెవెన్యూ అధికారులు
- రెవెన్యూ, ఐబీ అధికారులపై కోర్టుకెక్కిన కబ్జాదారుడు



వెంకటాపూర్(రామప్ప), నవంబర్ 12 (జనంసాక్షి): ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గుడికుంట చెరువు శిఖం భూమి కబ్జా వ్యవహారం ఇప్పుడు ములుగు జిల్లాలోనే అత్యంత చర్చనీయాంశంగా మారింది. గతంలో వరుస కథనాలు వచ్చినా, జిల్లా కలెక్టర్ స్వయంగా ఆదేశాలు జారీ చేసిన , వెంకటాపూర్ ఎమ్మార్వో స్వయంగా వచ్చి ఇది ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టినా కబ్జాదారుడు ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. పైగా తమ తమ విధులు నిర్వర్తించిన అధికారులనే కోర్టుకీడ్చి, కేసుల పేరుతో వేధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఒక చెరువును కాపాడటానికి ఇంత పోరాటం చేయాల్సి రావడం ఏంటని ఆయకట్టు రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూమిని కాపాడిన వారికే శిక్ష పడితే ఇక ముందు ఏ అధికారి ముందుకు వస్తాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

250 ఎకరాలకు ఆ చెరువే జీవనాధారం

గుడికుంట చెరువు సుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఈ చెరువు కింద ఏకంగా 250 ఎకరాల పంట సాగవుతోంది. ఈ చెరువు నీటితోనే చుట్టుపక్కల గ్రామాల రైతుల పొలాలు పండుతున్నాయి. ఎంతో మంది రైతుల బోరుబావుల్లో నీటి నిల్వలు కూడా ఈ చెరువు వల్లనే నిలుస్తున్నాయి. చెరువు నిండితేనే భూగర్భ జలాలు పెరుగుతాయి, పంటలు చేతికి వస్తాయి. అలాంటి జీవనాధారమైన చెరువు శిఖం భూమి, సర్వే నంబర్ 359లో ఉన్న ప్రభుత్వ భూమిపై హైదరాబాద్కు చెందిన ఓ వ్యక్తి కన్ను పడింది. రామప్ప పర్యాటక ప్రాంతానికి దగ్గరగా ఉండటంతో ఇక్కడ భూములకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. నేషనల్ హైవే 163కి పక్కనే ఉండటంతో ఈ భూమి విలువ రోజురోజుకూ పెరుగుతోంది. దీంతో శిఖం భూమిని మట్టితో నింపి, చదును చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వాడుకోవాలన్న ఆలోచనతోనే ఈ కబ్జాకు తెరలేపినట్లు స్థానికులు చెబుతున్నారు.

2023లో మొదలైన కబ్జా పర్వం

2023 జనవరిలోనే చెరువు శిఖంలో మట్టిపోసి కబ్జా చేయడానికి యత్నించాడు. రాత్రికి రాత్రే బోరుబావి తవ్వడం, ట్రాక్టర్లతో మట్టిని డంప్ చేయడం, అడ్డుచెప్పిన ఆయకట్టు రైతులను బెదిరించడం చేశాడు. చెరువులోకి నీరు వచ్చే మార్గాన్ని సైతం మూసేసే ప్రయత్నం చేశాడని రైతులు చెబుతున్నారు. అప్పట్లో రైతుల ఫిర్యాదుతో జిల్లా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు స్పందించి సంయుక్తంగా సర్వే నిర్వహించారు. కబ్జా చేసిన భూమి చెరువు శిఖంలోనే ఉందని తేల్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2023 అక్టోబర్లో గుడికుంట చెరువు చుట్టూ ప్రభుత్వం హద్దురాళ్లు ఏర్పాటు చేసింది. చెరువు పరిధి ఎక్కడి వరకు ఉందో స్పష్టంగా గుర్తించారు. అయినా ఆ హద్దురాళ్లను సైతం తొలగించి మళ్లీ మట్టిపోత మొదలుపెట్టారని రైతులు ఆరోపిస్తున్నారు. హద్దురాళ్లు తొలగించడం కూడా నేరమే అయినా ఎందుకు చర్యలు లేవని నిలదీస్తున్నారు.

మిగతా 14లో..

వసతి గృహాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



నెక్కొండ, నవంబర్ 12(జనం సాక్షి): నెక్కొండ మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాల బాలికల కళాశాల వసతి గృహాలను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థినులకు అందిస్తున్న ఆరోగ్య సంరక్షణ సేవలు, పౌష్టికాహారం నాణ్యత, వసతి సౌకర్యాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి, వారికి అందిస్తున్న ఆహారం, ఇతర సౌకర్యాల గురించి వారి మాటల్లో అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం ఎంతో అవసరమని, వారికి నాణ్యమైన ఆహారం అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు,వసతి గృహాల్లో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు,అనంతరం విద్యార్థినులతో కలెక్టర్ ముచ్చటించి వారి సమస్యలు, సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. చలికాలంలో ఆరోగ్య పరిరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చలి నుంచి రక్షణ పొందేందుకు వెచ్చని దుస్తులు ధరించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థిని విద్యార్థినులకు సూచించారు. గిరిజన సంక్షేమ కళాశాల వసతి గృహాల్లోని విద్యార్థినులకు జిల్లా కలెక్టర్ 50 దుప్పట్లను (బ్లాంకెట్లు) పంపిణీ చేశారు. ఈ పర్యటనలో బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత రెడ్డి, డీటీడీఓ నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





అమర వీరుల స్మారక స్తూపం ప్రారంభం

మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 12 (జనంసాక్షి) : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎన్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో విధి నిర్వహణలో భాగంగా విద్యుత్తు ప్రమాదంలో మృతి చెందిన విద్యుత్తు ఉద్యోగుల జ్ఞాపకార్థం స్మారక స్థూపాన్ని గురువారం ఎన్పీడీసీఎల్ సీ అండ్ ఎండి వరుణ్ రెడ్డి (ఐఏఎస్) ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు ఉద్యోగులు ప్రమాదకర పరిస్థితిలో విధులు కొనసాగిస్తున్నారని తెలిపారు. హై వోల్టేజ్ విద్యుత్ లైన్లు వేసే ముందు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. సంస్థలో పనిచేసే ఉద్యోగులందరూ జాగ్రత్త పాటించి ప్రమాద రహిత ఎన్పీడీసీఎల్ సంస్థగా గుర్తింపు తేవాలని ఆయన తెలిపారు. రాబోయే మూడు నెలల్లో ఎల్ నినో నేపథ్యంలో రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు పెరిగే అవకాశం ఉన్నందున పొగ్రెస్ లో ఉన్న విద్యుత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.సబ్ స్టేషన్స్ ,పీటీఆర్, డిటర్ ,ట్రాన్స్ఫార్మర్స్, లైన్స్ వేగంగా పూర్తి చేసి విద్యుత్తు వినియోగదారులకు అసౌకర్యం కలగకుండా చూడాలని పేర్కొన్నారు . విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి. రాజన్న ఎస్ఈ, కైసర్ డీఈ ఒపి, యన్ శ్రీనివాసరావు సివిల్ ఈఈ, రాజేశం ఈఈ కన్స్ట్రక్షన్, మల్లేశం డీఈ టెక్నికల్ , జె శ్రీనివాస్ సివిల్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూముల్లో రెవెన్యూ అధికారుల సర్వే

- మోకా మీద ఎవరున్నారనే కోణంలో విచారణ
- రెవెన్యూ కార్యాలయంలో రికార్డుల పరిశీలన
- అధికారుల నివేదిక ఆధారంగా చర్యలు చేపట్టనున్న ఉన్నతాధికారులు
- జనంసాక్షి కథనాలకు కదిలిన రెవెన్యూ అధికారులు..!

వార్త మెయిన్ 7లో

గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బాధ్యులను చేయడమేంటి?

ఆధారాలుంటే బయటపెట్టండి.. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు

బీజేపీ నేతల విమర్శలపై గీసుగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దాడి శివ ధ్వజం

గీసుగొండ నవంబర్ 12(జనంసాక్షి): గత ప్రభుత్వ హయాంలో జరిగినట్లు ఆరోపిస్తున్న భూసేకరణ అక్రమాలు, భూదందాలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధం ఏమిటని గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాడి శివ బీజేపీ నాయకులను ప్రశ్నించారు. నిజంగా అక్రమాలు జరిగి ఉంటే అందుకు సంబంధించిన ఆధారాలను బహిర్గతం చేయాలని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి విచారణ కోరాలని సూచించారు. ఆధారాలు లేకుండా రాజకీయ ఆరోపణలు చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించడం సరికాదన్నారు.

గురువారం ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలోనే అక్రమాలు జరిగాయని చెబుతున్న బీజేపీ నాయకులు అప్పట్లో ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. అప్పటి ప్రభుత్వంలో కనిపించని అక్రమాలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గుర్తుకు రావడం వెనుక రాజకీయ ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. తప్పు చేసిన వారు ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కూడా కోరుకుంటుందన్నారు.

టెక్స్‌టైల్ పార్కులో అభివృద్ధి పనులు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో స్థానిక యువతకు ఉపాధి కల్పించడంతో పాటు భూనిర్వాసిత కుటుంబాల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. భూనిర్వాసిత కుటుంబాలకు ఇంటి స్థలాలు కల్పించే లక్ష్యంతో రాజీవ్ గాంధీ టౌన్‌షిప్ ఏర్పాటు చేయడం, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, నూతన పంచాయతీ భవనం, పశువుల దవాఖాన వంటి మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. యంగ్‌వన్, హైటెక్స్ వంటి అంతర్జాతీయ సంస్థలు పరిశ్రమలు స్థాపించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. దీంతో భూనిర్వాసిత కుటుంబాలతో పాటు పరకాల నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. భారీ వర్షాల సమయంలో టెక్స్‌టైల్ పార్కు ప్రాంతం నీట మునిగిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో వరద ముప్పు నివారణకు నీటి మళ్లింపు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

విశ్వనాథపురంలో 28 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్

గీసుగొండ మండల అభివృద్ధిలో భాగంగా విశ్వనాథపురం గ్రామంలోని సర్వే నంబర్ 112లో 28 ఎకరాల విస్తీర్ణంలో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రతిపాదించడం మరో కీలక ముందడుగు అని దాడి శివ పేర్కొన్నారు. మార్కెట్ ఏర్పాటుతో రైతులకు పండ్ల విక్రయాలకు మెరుగైన సదుపాయాలు లభించడంతో పాటు స్థానికులకు వ్యాపార, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

పాడి రైతులకు ప్రోత్సాహం.. మూడు విద్యుత్ సబ్‌స్టేషన్లు

పరకాల నియోజకవర్గంలో డెయిరీ అభివృద్ధి కోసం ఇప్పటివరకు సుమారు 10 వేల మంది సభ్యులను నమోదు చేసినట్లు తెలిపారు. పాడి రైతులకు ఆర్థిక చేయూత అందిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. గీసుగొండ మండలంలోని విశ్వనాథపురం, మొగిలిచర్ల, గొర్రెకుంట గ్రామాల్లో మూడు విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి భూములు కేటాయించి పనులు చేపట్టినట్లు వివరించారు. వీటి ద్వారా రైతులు, పరిశ్రమలు, స్థానిక ప్రజలకు మెరుగైన విద్యుత్ సదుపాయాలు అందనున్నాయని తెలిపారు.

ఎమ్మెల్యేపై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదు

నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని దాడి శివ హెచ్చరించారు. ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక విమర్శలు చేయాలని, నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించే వ్యాఖ్యలు మానుకోవాలని సూచించారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రతిఘటించడంతో పాటు అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

అభివృద్ధే మా అజెండా.. ప్రజాసేవే మా లక్ష్యం

బీజేపీ నాయకులు ఆరోపణల రాజకీయాలు చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని దాడి శివ అన్నారు. రైతుల సంక్షేమం, భూనిర్వాసితుల భవిష్యత్తు, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎవరు మాట్లాడుతున్నారు.. ఎవరు పనిచేస్తున్నారు అనేది ప్రజలే గమనిస్తున్నారని, తగిన సమయంలో ప్రజలే నిర్ణయిస్తారని పేర్కొన్నారు.

ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ పనులు చేపట్టాలి

సర్పంచులు, కార్యదర్శులకు ఎంపీడీవో ఏ. రవీంద్రనాథ్ సూచన



మహాదేవపూర్, నవంబర్12 (జనంసాక్షి): మహాదేవపూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఏ. రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో గురువారంరోజున వివిజీరాంజీ పథకంఅమలుపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ముందస్తుగా నీటి సంరక్షణ పనులు చేపట్టాలని ఏపీవో శ్రీనివాస్ వివరించారు. జలసిరి పనులు, ఊరికి ఒక ఊటకుంట, పంటకు పంటకుంట, ఇంటికి ఇంకుడు గుంతల నిర్మాణం, చెరువులు, కుంటల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామసభల ద్వారా అవసరమైన పనులను గుర్తించి, నిబంధనల ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని ఎంపీడీవో రవీంద్రనాథ్ తెలిపారు. అలాగే స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్లు మంజూరైన లబ్ధిదారులతో నిర్మాణాలు త్వరగా పూర్తి చేయించాలని సర్పంచులకు, కార్యదర్శులకు, ఎంపీడీవో సూచించారు. ఈ సమావేశంలో ఎంపీఓ ప్రకాష్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

శివనామ స్మరణతో పులకించిన దేవరుప్పుల భ్రమరాంబిక మల్లికార్జున ఆలయం



దేవరుప్పుల, నవంబర్ 12 (జనం సాక్షి): జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం కార్తీక మాసం సందర్భంగా భక్తులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. హరహర మహాదేవ శంభో శంకర నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయ పూజారి పెద్దాపురం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీక మాస పూజలతో ఆలయం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.

మందమర్రి ఏరియాలో బొగ్గు నాణ్యత వారోత్సవాలు ప్రారంభం

నాణ్యతే ప్రగతికి ప్రమాణం.. దాని పరిరక్షణ అందరి బాధ్యత :మందమర్రి జీ.ఎం.ఎన్. రాధాకృష్ణ



రామకృష్ణాపూర్, నవంబర్ 12(జనంసాక్షి): సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం బొగ్గు నాణ్యత వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 18వ తేదీ వరకు వారం రోజుల పాటు నిర్వహించే ఈ వారోత్సవాలను ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి, క్వాలిటీ పతాకాన్ని ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి నాయకత్వంలో సింగరేణి దక్షిణ భారతదేశంలోనే అగ్రగామి బొగ్గు ఉత్పత్తి సంస్థగా ఎదుగుతోందన్నారు. 136 ఏళ్లుగా దేశంలోని విద్యుత్ కేంద్రాలు, ఇతర పరిశ్రమలకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేస్తూ దేశ ఆర్థికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. మందమర్రి ఏరియా బొగ్గు నాణ్యత, ఉత్పత్తి, రవాణాలో ముందంజలో ఉందని తెలిపారు. అధికారులు, కార్మికుల సమష్టి కృషితో బుధవారం ఒక్కరోజే మూడు రేకుల ద్వారా సుమారు 13 వేల టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఏరియా 100 శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. భవిష్యత్తులోనూ నాణ్యత ప్రమాణాలను కాపాడుతూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో టు జీఎం జీవల్ ప్రసాద్, డీజీఎం పర్సనల్ సీహెచ్ అశోక్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సీఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్ రవి, క్వాలిటీ మేనేజర్ ప్రదీప్, ఏఐటీయూసీ జీఎం స్ట్రక్చర్ కమిటీ సభ్యుడు సీవీ రమణ, ఫిట్ కార్యదర్శి సృజన గీతికతో పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.సర్వే విభాగంలో హైఎండ్ కంప్యూటర్లు ప్రారంభంలి: సింగరేణి మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలోని సర్వే విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైఎండ్ కంప్యూటర్లను ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ గురువారం ప్రారంభించారు. వీటి వినియోగంతో సర్వే డేటా విశ్లేషణ, మ్యాపింగ్ పనుల్లో వేగం, కచ్చితత్వం పెరుగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేకేఓసీపీ ప్రాజెక్టు అధికారి రాంబాబు, డీజీఎం ముఖ్య దేశాయ్, ఐటీ మేనేజర్ రవి, సర్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు చేసి తల్లిదండ్రులకు నివాళి



రేగొండ(కొత్తపల్లిగోరి),నవంబర్ 12 (జనం సాక్షి): తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం నిర్వహించి వెంకటేశ్వర్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ పొన్నం రాజు ఆదర్శంగా నిలిచారు. తన తల్లిదండ్రులైన కీర్తిశేషులు పొన్నం కొమురయ్య, సుగుణ జ్ఞాపకార్థం గురువారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులపై ఉన్న ప్రేమాభిమానాలను సేవా కార్యక్రమం రూపంలో చాటుకుంటూ విద్యార్థులకు భోజనం అందించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాడవేన సరిత యుగేందర్ యాదవ్, ప్రధానోపాధ్యాయులు పడిదెల భాస్కర్, ఉపాధ్యాయులు ఓదెల బీమన్న, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయురాలు జ్యోతి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారిని మాధవి



నెరడిగొండ నవంబర్12(జనంసాక్షి):విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల ఉపాధ్యాయుకు జిల్లా విద్యాధికారిని మాధవి సూచించారు. గురువారం రోజున మండలంలోని ఎంపీపీఎస్ కొర్టికల్,లింగట్ల,జడ్పీ హెచ్ ఎస్ వాంకిడి, కెజిబివి నెరడిగొండ పలు ప్రభుత్వ పాఠశాలలను ఆదిలాబాద్ జిల్లా విద్యాధికారిని సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలల్లో నిర్వహిస్తున్న (ఎఫ్ఎల్ఎన్) తరగతులను పరిశీలించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను,బోధనా విధానాలను సమీక్షించారు.అలాగే మధ్యాహ్న భోజన పథకం (ఎండిఎం)అమలు తీరును పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రాథమిక విద్యలో చదవడం,రాయడం, గణిత నైపుణ్యాలపై దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మండల విద్యాధికారి భూమరెడ్డి ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వధించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన



చెన్నారావుపేట, నవంబర్ 12 (జనం సాక్షి): నూతన దంపతులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆశీర్వదించారు.సూర్య పేట తండాకి చెందిన మాజీ ఎంపీపీ దారావత్ అమ్మి –రఘు దంపతుల కుమారుడు రాజ్ కుమార్ –శ్రీ చామంతి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన దంపతులకు ఆశీర్వాదంను అందించారు. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, సర్పంచ్లు దార రంజిత్, భూక్య లావణ్య హనుమ నాయక్, గూడ సంధ్య మహేందర్, గుగులోతు బాలు నాయక్, ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, ఖాదర్ పేట ఉప సర్పంచ్ చాపల మధుకర్, నాయకులు పెండ్లి రాజేందర్, కర్ణాకర్, రవి నాయక్, బద్రు నాయక్, కిషన్ నాయక్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పత్తికి నిప్పు... రైతుకు రూ.50 వేల నష్టం

గుర్తుతెలియని వ్యక్తుల దుశ్చర్య

బాధిత రైతును పరామర్శించిన ఉపసర్పంచ్, వార్డు సభ్యులు



చెన్నారావుపేట, నవంబర్ 12 (జనం సాక్షి): గుర్తుతెలియని వ్యక్తులు పత్తికి నిప్పు పెట్టడంతో ఓ రైతు కుటుంబానికి తీవ్ర నష్టం వాటిల్లిన సంఘటన చెన్నారావుపేట మండలంలోని పాత మగ్ధంపురం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు సుంకరి ఎల్లస్వామి ఇంటి అరుగుపై నిల్వ ఉంచిన పత్తిని బుధవారం అర్ధరాత్రి 11:30 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనలో పత్తి పూర్తిగా కాలిపోవడంతో సుమారు రూ.50 వేల నష్టం జరిగినట్లు బాధిత రైతు సుంకరి ఎల్ల స్వామి వాపోయాడు. ఆరుకాలం కష్టపడి పండించిన పంట కళ్లముందే కాలిపోవడంతో రైతు కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది.విషయం తెలుసుకున్న గ్రామ ఉపసర్పంచ్ అలవాల శ్రీనివాస్ , వార్డు సభ్యులు జన్ను రమేష్ బాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి కాలిపోవడంతో నష్టపోయిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, జరిగిన నష్టాన్ని అధికారులు పరిశీలించి తగిన నష్టపరిహారం అందించాలని కోరారు. రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నివాళులర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్



చెన్నారావుపేట, నవంబర్ 12 (జనం సాక్షి): మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామానికి చెందిన ఎదనపెల్లి అంతయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు. విషయాన్ని తెలుసుకున్న అయన మృత దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, సొసైటీ డైరెక్టర్ మంద యాకయ్య గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఏటుకూరి జయరాజు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు బండి హరీష్, బాలజోజి, నిజాం, థామస్, ప్రతాప్, ఇన్నయ్య, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

విబిజి రామ్ జి పనుల్లో వేగం పెంచాలి

నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలి

నిర్ణీత గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



ములుగు ప్రతినిధి, నవంబర్ 12(జనంసాక్షి). వివిజి రామ్ జి పథకం కింద చేపట్టిన పనులను వేగవంతం చేసి, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ లోని మినీ సమావేశం హాల్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం సంపత్ రావుతో కలిసి జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలతో వివిజి రామ్ జి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఉపాధి హామీ పనుల పురోగతి, ఇంకుడు గుంతలు, బోరుబావుల రీఛార్జ్ పాయింట్లు, ఊట చెరువులు, పంట కుంటల నిర్మాణం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు దోహదపడే పనులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఇంకుడు గుంతలు, బోరుబావుల రీఛార్జ్ నిర్మాణాలు, ఊట చెరువులు, పంట కుంటల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని, ప్రతి ఎంపీడీఓ తమ పరిధిలోని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పనుల అమలులో జాప్యానికి తావులేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఉపాధి హామీ పనుల అమలులో అధికారులు ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అడవి జంతువుల వేటకు అమర్చిన విద్యుత్ తీగలకు బలై భర్త మృతి

భర్త మృతిపై అనుమానాలు.. బాధ్యులపై విచారణ జరపాలని భార్య ఫిర్యాదు



దండేపల్లి నవంబర్ 11 (జనంసాక్షి) మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం పాత మామిడిపల్లి గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతంలో విద్యుత్ తీగల ఉచ్చుకు తగిలి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కలకలం రేపింది. అడవి జంతువుల వేట కోసం అమర్చిన విద్యుత్ తీగలే తన భర్త మృతికి కారణమయ్యాయని మృతుడి భార్య బోయిని సరిత ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు వివరాల ప్రకారం.. పాత మామిడిపల్లి గ్రామానికి చెందిన బోయిని రెడ్డి (40) ప్రతిరోజూ మాదిరిగానే 387 అటవీ కంపార్ట్మెంట్ సమీపంలోని తన పత్తి చేనుకు కాపలా వెళ్లాడు. ఈ క్రమంలో రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో చేనుకు వెళ్లిన ఆయన తెల్లవారుజామున విద్యుత్ షాక్కు గురై మృతి చెందాడు. తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో గ్రామానికి చెందిన మెడితే నరేందర్ ఫోన్ చేసి బోయిని రెడ్డి అటవీ ప్రాంతంలో విద్యుత్ షాక్తో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. వెంటనే కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా బోయిని రెడ్డి విద్యుత్ తీగలు తగిలి మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. సంఘటనా స్థలంలో పరిశీలించగా విద్యుత్ తీగలకు పత్తిపాక సంతోష్ పొలం వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ నుంచి విద్యుత్ సరఫరా అవుతున్నట్లు గుర్తించినట్లు భార్య తన ఫిర్యాదులో పేర్కొంది. అడవి జంతువుల వేట కోసం విద్యుత్ తీగల ఉచ్చులు ఏర్పాటు చేయడం వల్ల తన భర్త ప్రాణాలు కోల్పోయాడని ఆమె ఆరోపించింది. ఈ ఘటనపై గ్రామానికి చెందిన మామిడి రమేష్, మామిడి రాజనరేష్తో పాటు మరికొందరిపై అనుమానం వ్యక్తం చేసింది. తన భర్త మృతికి కారణమైన వారిని గుర్తించి, సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని బోయిని సరిత అధికారులను వేడుకుంది. **గమనిక:** ఈ ఘటనపై భార్య చేసిన ఆరోపణలు, అనుమానాలు మాత్రమే ప్రస్తుతం ఫిర్యాదులో వెల్లడయ్యాయి. పోలీసుల విచారణలో వాస్తవాలు వెలుగులోకి రావాల్సిఉంది

విద్యుత్ షాక్తో మృతి చెందిన మేకలకు రూ.49 వేల బీమా పరిహారం



దేవరుప్పుల నవంబర్ 12(జనం సాక్షి) దేవరుప్పుల మండలం చిన్నమడూరు గ్రామానికి చెందిన భాషిపాక ఎల్లయ్యకు విద్యుత్ షాక్తో మృతి చెందిన మేకలకు సంబంధించి రూ.49 వేల ఇన్సూరెన్స్ పరిహారం అందించారు. సర్పంచ్ మైదం జోగేశ్వర్తో కలిసి సింగరాజుపల్లి విద్యుత్ శాఖ ఏఈ, అధికారులు బాధితుడికి రూ.49 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు పరిహారం అందించిన విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

కొడవటంచ నరసింహుని

హుండీ ఆదాయం రూ.26,73,220 లక్షలు



రేగొండ,నవంబర్ 12(జనం సాక్షి): మండలంలోని సుప్రసిద్ధ దేవాలయం కొడవటంచ గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ హుండీ లెక్కింపు గురువారం ఉ.10.00 గంటలకు చేపట్టారు. స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకల హుండీలను విప్పి లెక్కించగా నోట్లు రూ. 24,59,420-00, నాణెములు రూ. 2,13,800-00 లు మొత్తం రూ. 26,73,220-00 లు వచ్చినట్లు ఆలయ ఈఓ బిల్లా శ్రీనివాస్ తెలిపారు.హుండీ లో వచ్చిన మిశ్రమ బంగారం,మిశ్రమ వెండి, విదేశీ నగదు తిరిగి హుండీ లో వేసినట్లు వారు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో దేవాదాయ శాఖ పర్యవేక్షకులు డి. అనిల్ కుమార్, ఎన్ఎస్ఆర్ గ్రూప్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు,సర్పంచ్ సావటి మొగిలి, ఆర్ఐ వెంకటేష్, గ్రామ జిపిఓ పి. రవీందర్,గ్రామ ప్రజలు ఎం. కర్ణాకర్ రెడ్డి,పి. శ్రీనివాస్,పబ్బ సమయ్య,కొడవటంచ భజన బృందం, శ్రీ వల్లి సేవా సమితి-కరీంనగర్ వారు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వాణిజ్య భవనాల ఆస్తి పన్ను పెంపుపై వ్యాపారులతో సమావేశం

ప్రభుత్వ నిబంధనల మేరకు పన్ను తగ్గింపుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తాం

జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు





ములుగు ప్రతినిధి, నవంబర్ 12(జనంసాక్షి). వాణిజ్య భవనాల ఆస్తి పన్ను తగ్గింపునకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల మేరకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ములుగు మున్సిపాలిటీ పరిధిలోని వాణిజ్య భవనాల ఆస్తి పన్ను పెంపుపై మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు, వాణిజ్య భవనాల యజమానులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాణిజ్య భవనాల ఆస్తి పన్నును యూనిట్‌కు 30 పైసలుగా నిర్ణయించడంతో గతంలో చెల్లించిన ఆస్తి పన్ను కంటే ప్రస్తుతం భారీగా పెరిగిందని పలువురు వ్యాపారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పన్ను పెంపు వల్ల తమపై అదనపు భారం పడుతోందని, పన్ను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు మున్సిపాలిటీ పరిధిలోని వాణిజ్య భవనాలకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కమిషనర్ నిబంధనలు, జీఓ నెం.230, తేదీ 11.12.2020 ప్రకారం క్యాపిటల్ వాల్యూ నిర్ణయించబడిందని, దానికి అనుగుణంగానే వాణిజ్య భవనాల ఆస్తి పన్ను నిర్ధారించడం జరుగుతుందని వివరించారు. నివాస భవనాల ఆస్తి పన్నులో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. అదేవిధంగా భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెరగడం వల్ల ఆయా ప్రాంతాలను బట్టి క్యాపిటల్ వాల్యూ కూడా అప్‌డేట్ అవుతుందని తెలిపారు. వాణిజ్య భవనాల యజమానుల సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వారి అభ్యర్థన మేరకు ప్రభుత్వ నిబంధనలను దృష్టిలో ఉంచుకొని ఆస్తి పన్ను తగ్గింపునకు సంబంధించిన సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్‌పర్సన్ ఆసియా షాహిన్, మున్సిపల్ కమిషనర్ సంపత్, మేనేజర్ రాజేందర్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వాణిజ్య భవనాల యజమానులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

66 మంది ఆడబిడ్డలకు కల్యాణ కానుక

రూ.66.07 లక్షల విలువైన చెక్కుల పంపిణీ



నిర్మల్ బ్యూరో, నవంబర్ 12, (జనంసాక్షి): పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద గురువారం నిర్మల్ పట్టణం, గ్రామీణ ప్రాంతాలకు చెందిన 66 మంది లబ్ధిదారులకు రూ.66,07,656 విలువైన చెక్కులను బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. నిర్మల్ పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన 50 మంది, నిర్మల్ గ్రామీణ మండలానికి చెందిన 16 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, బీజేపీ నాయకులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన సర్పంచ్ కాకులమర్రి శ్రీలత







చిన్నారులకు ఐరన్ సిరప్ పంపిణీ

ఏటూరునాగారం నవంబర్ 12(జనంసాక్షి). మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పలు అంగన్వాడీ కేంద్రాలను గ్రామ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత గురువారం సందర్శించారు.ఈ పర్యటనలో భాగంగా 4వ వార్డులోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆమె, చిన్నారులకు అందించే పౌష్టికాహారం,వైద్య సేవలతీరును పరిశీలించారు. ఈ సందర్భంగా 4వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు రక్తహీనత నివారణ కోసం ఐరన్ సిరప్‌ను సర్పంచ్ కాకులమర్రి శ్రీలత స్వయంగా పోశారు. అనంతరం అంగన్వాడీ సిబ్బందితో మాట్లాడుతూ.. చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం మరియు మందులు అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందేలా చూడాలని ఆదేశించారు. పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగాఉంచుకోవాలన సూచించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, కాకులమర్రి అరుణమ్మ, ప్రమీల, వార్డు సభ్యులు, ఏంపెళ్లి రాజు, వావిలాల ముత్తయ్య, దేపాక శ్రీరామ్, కొండాయి చిన్ని, కాళ్ల రామకృష్ణ, పెద్దబోయిన బాలకృష్ణ, గండేపల్లి నాగరాజు, మాదరి మధు, బాస శరత్, రాంబాబు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలోకి ఆర్టీసీ బస్సును యథావిధిగా నడపాలి

రోడ్డుపై బైఠాయించి గ్రామస్థుల ఆందోళన

60 ఏళ్లుగా కొనసాగుతున్న సౌకర్యం నిలిపివేయడంపై ఆగ్రహం



నెన్నెల, నవంబర్ 12 (జనం సాక్షి) నెన్నెల: గ్రామంలోకి ఆర్టీసీ బస్సును యథావిధిగా నడపాలని డిమాండ్ చేస్తూ నెన్నెల గ్రామ సర్పంచ్ ఇబ్రహీం గ్రామస్థులతో కలిసి రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. బెల్లంపల్లి--నెన్నెల మీదుగా మైలారం వెళ్లే ఆర్టీసీ బస్సు గతంలో ప్రతిరోజూ గ్రామంలోకి వచ్చేదని, సుమారు 60 ఏళ్లుగా ఇదే విధానం కొనసాగుతోందని గ్రామస్థులు తెలిపారు. అయితే ఇటీవల కొత్తగా విధుల్లోకి వచ్చిన ఆర్టీసీ సిబ్బంది బస్సును గ్రామంలోకి తీసుకురాకుండా మెయిన్ రోడ్డు మీదుగానే నడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గ్రామస్థులు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. బస్సు గ్రామంలోకి రాకపోవడంతో ప్రయాణికులు మెయిన్ రోడ్డు వరకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ఆరు దశాబ్దాలుగా కొనసాగుతున్న బస్సు సౌకర్యాన్ని యథావిధిగా కొనసాగించాలని, ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సును తిరిగి గ్రామంలోకి నడిపించాలని సర్పంచ్ ఇబ్రహీం, గ్రామస్థులు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

కర్రె గుట్టల భూములకు పట్టాలు ఇవ్వాలి

ఏ ఎన్ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంతి విజయ్



నూగూర్ వెంకటాపురం నవంబర్ 12(జనం సాక్షి):- పాలకులు ఆదివాసీ చట్టాలను, ఆదివాసీలను విస్మరిస్తున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా ఉపాధ్యక్షులు కంతి విజయ్ ఆరోపించారు. శతాబ్దాలుగా ఆదివాసీలు డోలి జెల్లా చెలిమల, తడపల, పాముసూరు, ముకునూరు గ్రామాల్లో ఆదివాసీలు జీవించినట్టు ఆయన తెలిపారు. గురువారం ఆదివాసీ నవనిర్మాణ సేన ములుగు జిల్లా ఉపాధ్యక్షులు కంతి వెంకటాపురం లోని ప్రభుత్వ రోడ్డు భవనాల విశ్రాంతి భవనంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల ఏళ్లుగా సాగులో ఉన్న ఆదివాసీల భూములను ఆన్లైన్ నుండి తొలిగించడం అన్యాయం అన్నారు. ఎల్ టి ఆర్, పెసా చట్టాలను ఉల్లంఘించి ఆదివాసీల పట్టా భూములను ఆన్లైన్ నుండి తొలిగించడం సరికాదు అన్నారు. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా ఉన్న గిరిజనేతరులను ఎందుకు తొలిగించడం లేదని ప్రశ్నించారు. ఎల్ టి ఆర్ చట్టాన్ని ఉల్లంఘించిన గిరిజనేతరులకు రక్షణ కల్పిస్తూ, గిరిజన గ్రామాలను నిబంధనలకు విరుద్ధంగా డిజెక్టెడ్ గ్రామాలుగా ప్రకటించడం పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఏ ఎన్ ఎస్ మండల అధ్యక్షులు వాసం నారాయణ, మడకం ప్రకాష్, నక్క నారాయణ తదితరులు పాల్గొన్నారు..

యువతలో నాయకత్వ లక్షణాలే లక్ష్యం

వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌కు ఎమ్మెల్యే ఏలేటికి ఆహ్వానం



నిర్మల్ బ్యూరో నవంబర్ 12: (జనంసాక్షి)కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి హాజరుకావాలని బీజేపీఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని జిల్లా యువజన అధికారి రమేష్ ఆహ్వానించారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేశారు. మేరా యువ భారత్ -- నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13న నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందులో 18 నుంచి 25 ఏళ్ల యువతీ యువకులు పాల్గొని 'మత్తు పదార్థాల రహిత యువత -- వికసిత్ భారత్' అనే అంశంపై మూడు నిమిషాల పాటు తమ అభిప్రాయాలను. పోటీల్లో ప్రతిభ కనబరిచి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కానున్నారు. యువతలో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు దేశాభివృద్ధిలో యువతను భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

ఓటు హక్కుపై అవగాహనకు వ్యాసరచన, క్విజ్ పోటీలు



నిర్మల్ టౌన్, నవంబర్ 12,(జనంసాక్షి) విద్యార్థులు, యువ ఓటర్లలో ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించేందుకు ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ ఆధ్వర్యంలో 009-నిర్మల్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్మల్ ఆర్డీవో, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి దేవిదాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు పాల్గొనాలని, విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలు నవంబర్ 13న ఉదయం 11 గంటలకు నిర్మల్‌లోని భాగ్యనగర్ నారాయణ హైస్కూల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు, పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు ఎంపికైన విద్యార్థులను సకాలంలో పంపించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులు చిన్ననాటి నుంచే చదువుపై ఆశక్తి పెంచుకోవాలి



నెరడిగొండ నవంబర్12(జనంసాక్షి):మండలంలోని గుత్పల గ్రామ గిరిజన ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పెందుర్. లక్ష్మిబాయి ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేశారు.విద్యార్థుల విద్యాభివృద్ధిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లక్ష్మీ బాయి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆడే అర్జున్ లు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకోవాలని,క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఏంసి చైర్మన్ కనక దేవురావు,ఏఏపిసి చైర్మన్ సిడం రూపాబాయి తదితరులు ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో కోడె మృతి

రైతుకు రూ.30 వేల నష్టం ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకడంతో ఘటన..

బాధిత రైతును ఆదుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి



కుబీర్, నవంబర్ 12, (జనంసాక్షి): కుబీర్ మండలంలోని రంగశివుని గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై కోడె మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. గురువారం గ్రామానికి చెందిన చింతవారి సాయినాథ్ తన పశువుకు మేత వేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ క్రమంలో కోడె ప్రమాదవశాత్తు సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో రైతు ఒక్కసారిగా ఆవేదనకు గురయ్యాడు. వ్యవసాయ పనులకు ఉపయోగపడే కోడె మృతి చెందడంతో సుమారు రూ.30 వేల మేర ఆర్థిక నష్టం వాటిల్లింది. పశువుపై ఆధారపడి జీవనం సాగించే రైతుకు ఈ ఘటన తీరని నష్టాన్ని మిగిల్చింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద తగిన భద్రతా చర్యలు చేపట్టాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. బాధిత రైతు సాయినాథ్‌కు ప్రభుత్వం తగిన నష్టపరిహారం అందించి ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రామప్ప దేవాలయాన్ని సందర్శించిన అమెరికా దేశస్థుడు





వెంకటాపూర్(రామప్ప), నవంబర్ 12(జనం సాక్షి):- ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామప్ప దేవాలయాన్ని గురువారం అమెరికా దేశస్థుడు మార్క్ తన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, ఆలయ అర్చకులు హరి శర్మ, ఉమాశంకర్ వారికి స్వామివారి ఆశీర్వచనాలను, తీర్థ ప్రసాదలను అందజేశారు. అనంతరం ఆయనకి ఆలయ విశిష్టత, శిల్పకళ సంపద నైపుణ్యం గూర్చి టూరిజం గైడ్ గోరంటాల విజయ్ వివరించారు. తదనంతరం రామప్ప సరస వద్దకు చేరుకొని సరస్సులో బోర్షికలు చేస్తూ పక్షుల అందాలను ఆస్వాదించారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి



నల్లబెల్లి, నవంబర్ 12 (జనంసాక్షి): విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని కాకతీయ బ్రిలియంట్ స్టార్స్ పాఠశాల కరస్పాండెంట్ ఎం. కమలాకర్ రావు అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని రుద్రగూడం గ్రామ శివారు కాకతీయ బ్రిలియంట్ స్టార్ పాఠశాలలో గురువారం క్రీడోత్సవాలను నిర్వహించారు. ముందుగా క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమలాకర్ రావు మాట్లాడుతూ... విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, ఐకమత్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్ల తెలిపారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి విద్యతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా, ఆత్మవిశ్వాసం, పట్టుదల, గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వాన్ని అలవర్చుతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలో పాల్గొని తన ప్రతిభను నిరూపించుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. క్రీడలతో జట్టుగా పనిచేసే తత్వం, సమయపాలన, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడతాయని తెలిపారు. అనంతరం నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల సమష్టి భాగస్వామ్యంతో క్రీడోత్సవాలు సందడిగా సాగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జి. రాజిరెడ్డి, పి. రామారావు, ప్రిన్సిపాల్ జి. రణధీర్ రెడ్డి, బి. శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలి

- **22ఏ భూముల అక్రమాలపై ఆధారాలతో చర్చకు సిద్ధం**
- **బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సవాల్**



నిర్మల్ బ్యూరో, నవంబరు 12: (జనంసాక్షి) నిర్మల్ అభివృద్ధిపై కేటీఆర్ అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఆధారాలతో బహిరంగ చర్చకు సిద్ధమని గురువారం నిర్మల్‌లో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విల్లకరుల సాంవేశంలో. సవాల్ విసిరారు. కాళేశ్వరం పంప్‌హౌస్‌కు విద్యుత్తు అనుసంధానం కూడా లేదని, ఆలూరు వద్ద 3 వేల ఎకరాలకు ఆయకట్టు కల్పించామని చెప్పడం అవాస్తవమని పేర్కొన్నారు. వాస్తవానికి 600 ఎకరాలకే ఆయకట్టు ఉందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ప్రత్యేక చొరవతో రూ. 1.08 కోట్ల నిధులు మంజూరు చేయించి పంప్‌హౌస్ పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో రహదారులు, మురుగుకాల్వలు, శ్మశానవాటికలు, రైతు వేదికలు, పాఠశాలల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులే కీలకమన్నారు. నిర్మల్‌లో రూ. 23.74 కోట్లతో అత్యవసర వైద్య చికిత్సా కేంద్రం, అమృత్ 2.0 కింద తాగునీటి సరఫరాకు రూ.62 కోట్లు, మురుగునీటి శుద్ధి కేంద్రానికి రూ.42 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో సుమారు రూ.వెయ్యి కోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. 22ఏ భూముల అక్రమాలు, ధరణి అవకతవకలపై బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆధారాలతో ప్రజెంటేషన్ ఇచ్చానని చెప్పారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, ఫోన్ ట్యాపింగ్, ఈ-కారు రేసింగ్, కమీషన్ల వ్యవహారాలపై చర్చకు సిద్ధమన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకుంటామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నిర్మల్ రైల్వే మార్గానికి కేంద్రం ఆమోదం తెలిపిందని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆరోపిస్తూ, కేటీఆర్, రేవంత్‌రెడ్డిలకు నిజంగా ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సవాల్ విసిరారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం -- సర్పంచ్ కనక ప్రతిభ



జైనూర్, నవంబర్ 12(జనం సాక్షి) మండలం, మార్లవాయి గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ డిజిటల్ రేషన్ (ఆహార భద్రత) కార్డులను గ్రామ సర్పంచ్ కనక ప్రతిభ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కనక ప్రతిభ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన సన్న బియ్యం అందిస్తూ, ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో ఎదురయ్యే వాతావరణ, నీటి సమస్యల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించుకోవాలని, ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకించి భవిష్యత్తు అవసరాల కోసం నీటిని సంరక్షించుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ ఆత్రం భగవంత్ రావు, దేవారి కనక గణపత్, ఉపసర్పంచ్ ఆత్రం రాజేశ్వర్, సార్మెడి గేడం గణపత్ రావు, వార్డు సభ్యులు సోయం రాజు, రేషన్ డీలర్ మాణిక్ రావు తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరకాల ఏరియా ఆసుపత్రిలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని వసతులు కల్పించాలి-ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల, నవంబర్ 12, (జనంసాక్షి): పరకాల పట్టణంలోని నూతన వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా అవసరమైన అన్ని సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం పరకాలలోని నూతన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయితో కలిసి ఆసుపత్రి అభివృద్ధిపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, అవసరమైన మౌలిక సదుపాయాలు, పెండింగ్ పనులు, వివిధ విభాగాల పనితీరుపై వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాత భవనంలో ఉన్న బ్లడ్ బ్యాంకును నూతన ఆసుపత్రి భవనానికి తరలించి, అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. సీటీజీ యంత్రంతో పాటు ఇతర అత్యవసర వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలు, వార్డుల్లో నిరంతరం పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని, వైద్యుల సేవలు 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ముఖ్యంగా గైనకాలజీ విభాగం, లేబర్ రూమ్‌లో అవసరమైన సదుపాయాలను కల్పించి సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ-ఔషధి, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ పథకాల సేవలను సమర్థవంతంగా అమలు చేయాలని, ఓపీ, ఐపీ సేవలను మరింత విస్తరించి ఎక్కువ మంది ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని ఆర్వో వాటర్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. ఆసుపత్రిలోని ప్రతి విభాగం అవసరాలను గుర్తించి, పెండింగ్ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని, అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యే గారు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత నమ్మకం పెరిగేలా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించేలా వైద్యులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలని, రోగులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే పీఎం రాహత్ పథకం అమలుపై వైద్యాధికారులతో చర్చించారు.ఈ సమావేశంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వంశీకృష్ణ, పరకాల మున్సిపల్ కమిషనర్ పవన్, ఆర్ఎంవోలు డాక్టర్ నారాయణ రెడ్డి, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ ప్రవీణ్, ఇతర వైద్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ అధికారులతో ఎస్ఈ నాగేల్లి సదానందం సమీక్ష



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): భూపాలపల్లి జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ-ఆపరేషన్స్) నాగేల్లి సదానందం సమీక్ష సమావేశం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ సమావేశంలో జిల్లాలోని డీఈలు, ఏడీఈలు, ఏఈలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ.. ఫీడర్ ట్రిప్పింగ్ నివారణ, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ, కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం, 33 కేవీ ఇంటర్‌లింకింగ్ లైన్ల పురోగతిపై చర్చించారు. వినియోగదారుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో పనులు చేసేటప్పుడు భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. రాబోయే ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా ఓవర్‌లోడ్ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచాలని, అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటును డిసెంబర్ 31లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పంట కోతలు ప్రారంభమైనందున వ్యవసాయానికి సంబంధించిన పెండింగ్ విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి డీఈ పాపిరెడ్డి, కాటారం డీఈ నాగరాజు, డీఈలు జగదీష్, నరసింహారావు, ఎస్ఏఓ లక్పతి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ వినతి



పరకాల, నవంబర్ 12,(జనంసాక్షి): పరకాల పట్టణంలోని విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎస్ ఎఫ్ ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.అనంతరం ఎస్ ఎఫ్ ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ, పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్ లు వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ సౌకర్యం కల్పించాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ పరకాల మండల అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, పట్టణ అధ్యక్షుడు బుజ్జు హేమంత్, మండల ఉపాధ్యక్షుడు రాహుల్, పట్టణ కార్యదర్శి అప్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ జలాల పెంపు

ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతల నిర్మాణానికి ముందుకు రావాలి-సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్



గూడూరు, నవంబర్12 (జనంసాక్షి): భూగర్భ జలాలను పెంపొందించడంలో ఇంకుడు గుంతలు కీలక పాత్ర పోషిస్తాయని గూడూరు మెజార్ సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ అన్నారు. గురువారం గూడూరు మండల కేంద్రంలో గట్టిగొర్ల నగేష్, షేక్ మున్నీ ఇండ్లలో ఇంకుడు గుంతల నిర్మాణానికి ముగ్గు పోసి ప్రారంభించిన సర్పంచ్. ఈసందర్భంగా సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ మాట్లాడుతూ వర్షపు నీరు వృథాగా కాలువల్లోకి వెళ్లకుండా ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకేలా చేయడం వల్ల భూగర్భ జలమట్టం పెరుగుతుందని,వర్షపు నీటిని ఒడిసి పట్టి భవిష్యత్తు నీటి అవసరాలని తీర్చుకోవాలని తెలిపారు.ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల బోరుబావులు,బావుల్లో నీటి నిల్వలు పెరిగే అవకాశం ఉందని,వేసవిలో నీటి ఎద్దడి తగ్గించేందుకు దోహదపడుతుందని, గ్రామంలో ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని,నిర్మించిన ఇంకుడు గుంతలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలెనని తద్వారా దోమల బెడద తగ్గి, సీజనల్ వ్యాధులు ప్రాబలకుండా అరికట్టవచ్చని తెలిపారు. వర్షపు నీటి ప్రతి బొట్టును భూమిలోకి ఇంకింపజేసి భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.ఇంకుడు గుంతలు నిర్మించుకొని మనమందరం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ చంటి స్వామి, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, ఎండీ రసూల్,కార్యదర్శి తిరుమల,వార్డ్ సభ్యులు చీరబోయిన కుమార్, దారవత్ కిషన్, పీల్డ్ అసిస్టెంట్ సదయ్య,సూర శ్రీను, రూపురెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీను, రంజిత్, రాజేష్,గ్రామస్తులు పాల్గొన్నారు.

సామూహిక మరుగుదొడ్లను సద్వినియోగం చేసుకోవాలి

చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి



చెన్నారావుపేట, నవంబర్ 12 (జనం సాక్షి): సామూహిక మరుగుదొడ్లను సద్వినియోగం చేసుకోవాలని చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఆశాజ్యోతి మండల సమాఖ్య కార్యాలయం ఆవరణలో స్వచ్ఛభారత్ మిషన్ కింద మంజూరైన రూ. 3 లక్షలతో సామూహిక మరుగుదొడ్ల నిర్మాణ పనులను ముగ్గుపోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అధికారులు, సిబ్బంది, వివిధ అవసరాల రీత్యా వచ్చే ప్రజలకు ఉపయోగపడే విధంగా సామూహిక మరుగుదొడ్ల నిర్మాణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. వీటిని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి తండ జగదీష్, స్వచ్ఛ భారత్ మిషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రావు, ఏపిఎం పాలకుర్తి తిలక్ కుమార్ గౌడ్, ఏపీఓ అరుణ, ఈసీ కిషోర్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సుప్రజ, ఆశాజ్యోతి మండల సమాఖ్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, కార్యదర్శి గంగిడి కవిత, సీసీలు కట్టయ్య, మంజుల, సుజాత, మాణిక్యం, ఎంఎస్ పుప్పాల రజిత, టిఏలు ప్రసాద్ , శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

దళిత మేధా శక్తి నల్లబెల్లి
మండల అధ్యక్షుడిగా జన్ను కర్ణాకర్



నల్లబెల్లి, నవంబర్ 12 (జనంసాక్షి): దళిత మేధాశక్తి నల్లబెల్లి మండల అధ్యక్షుడిగా దళిత, బహుజన ఉద్యమాల్లో చురుగ్గా పనిచేస్తున్న విద్యావంతుడు జన్ను కర్ణాకర్ ను నియమించినట్లు దళిత మేధాశక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది బోట్ల పవన్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ..భారత రాజ్యాంగంపై దళిత, బహుజన వర్గాలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు మండలంలోని ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు, శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. భారత రాజ్యాంగంపై దళిత సమాజానికి సంపూర్ణ అవగాహన లేకపోవడం వల్ల సామాజిక చైతన్యం సాధించడంలో జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని హక్కులు, చట్టాలు, సామాజిక న్యాయం, సమానత్వంపై ప్రతి దళితుడికి అవగాహన కల్పించడమే దళిత మేధా శక్తి ప్రధాన లక్ష్యమన్నారు. దళితుల భవిష్యత్తు బాగుపడాలంటే ప్రస్తుత స్థితిగతులు మారడానికి ఏం చేయాలి? అందుకు కారణాలు ఏమిటి? అనే అంశాలపై గ్రామస్థాయిలో చర్చలు నిర్వహిస్తామన్నారు. దళిత మేధావులతో అవగాహన, శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత మేధా శక్తి వ్యవస్థాపక ఆవిర్భావ సభ్యులు అడ్డ రాజు, పెంబర్తి శ్రీనివాస్, కనకం నవీన్, జన్ను సాగర్, బోట్ల దయాకర్, మాట్ల మహేష్, గంగారపు వినయ్, నత్తి చిరంజీవి, కొయ్యడ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నాగూర్ల వెంకన్న పరామర్శ



మొగుళ్లపల్లి(నవంబర్ 12 జనం సాక్షి)జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం కొర్కిశాల గ్రామ మాజీ సర్పంచ్ దానవీని రాములు కుమారుడు జశ్వంత్ హైదరాబాద్‌లో జరిగిన బైక్ ప్రమాదంలో మృతి చెందడంతో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. జశ్వంత్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపుతూ దశదినకర్మ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొదారి రమేష్, చదువు అన్నారెడ్డి,నరహరి వెంకట్ రెడ్డి,జోరుక సదయ్య, పెంతల రాజేందర్ రెడ్డి, నేర్పటి శ్రీనివాస్,నల్లబీమ్ మల్లయ్య, రాకేష్, ప్రభుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ఆసుపత్రి ఎదుట ధర్నా



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): ప్రభుత్వ ఆసుపత్రుల కాంట్రాక్టు కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేశారు. రాష్ట్ర పిలుపులో భాగంగా బోగే రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు ఏఐటీయూసీ జిల్లా నాయకులు వేముల జ్యోతి శ్రీకాంత్ మద్దతు తెలిపారు. నాలుగేళ్లుగా వేతనాలు పెరగలేదని, పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని, సెలవులు, బోనస్, దుస్తులు, భవిష్యనిధి, బీమా సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 12 నుంచి 28 వరకు ప్రతిరోజూ ఉదయం గంటపాటు ధర్నా చేస్తామని, ఈ మేరకు సూపరింటెండెంట్ వెంకటరత్నంకు వినతిపత్రం ఇచ్చామని తెలిపారు..

నేడు నిర్మల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి విస్తృత పర్యటన

పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

నిర్మల్, నవంబర్ 12, (జనం సాక్షి): నిర్మల్ శాసనసభ్యుడు, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి శుక్రవారం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో పాటు సంక్షేమ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

పర్యటన వివరాలు:

ఉదయం 10:00 గంటలకు: సిర్గాపూర్ గ్రామంలో రూ. 1.40 కోట్ల సీఆర్ఆర్ నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డు, బ్రిడ్జి పనులకు, అలాగే రూ. 30 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఫుడ్ గ్రెయిన్ స్టోరేజ్ గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.

ఉదయం 11:00 గంటలకు: బన్సపెల్లి గ్రామంలో నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి, రూ. 30 లక్షలతో నిర్మించనున్న స్టోరేజ్ గోదాంకు భూమిపూజ చేస్తారు.

మధ్యాహ్నం 12:00 గంటలకు: దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రూఎూ)లో అదనపు తరగతి గదులను ప్రారంభిస్తారు. అనంతరం పీఏసీఎస్ (గ్రూఊూ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు.

మధ్యాహ్నం 1:00 గంటలకు: దిలావర్‌పూర్ మండల పరిధిలోని లోలం గ్రామంలో వీవో (ఎ.ూ) భవనాన్ని ప్రారంభిస్తారు.

మధ్యాహ్నం 3:00 గంటలకు: మామడ మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేస్తారు.

సాయంత్రం 4:00 గంటలకు: మామడ మండలం కోరిటికల్ గ్రామంలో నూతన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించి, అనంతరం వీవో భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు.

సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామ్నాథ్



ములుగు ప్రతినిధి, నవంబర్12(జనం సాక్షి):- వార్షిక తనిఖీల్లో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ కార్యాలయంలో గల రికార్డులు,కేసుల వివరాలు, స్టేషన్ నిర్వహణ, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. సబ్ డివిజన్ పరిధిలో గల వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు.ఈ తనిఖీలో డిఎస్పి నలువాలా రవీందర్ తో పాటు పస్రా సీఐ దయాకర్,ములుగు సిఐ దారం సురేష్, ములుగు ఎస్‌హెచ్‌ఓ ఎస్ఐ వెంకటేష్, వెంకటాపూర్ ఎస్ఐ చల్ల రాజు,ఎస్ఐ కృష్ణ ప్రసాద్,ఎస్ఐ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలతో పాటు పరిపాలన విధానాలను తెలుసుకోవాలి

పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): విద్యార్థులు పాఠ్యపుస్తకాల్లో చదివే అంశాలతో పాటు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పరిపాలనా విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా మెరుగైన అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్ సూచించారు. విహారయాత్రలో భాగంగా గురువారం చెల్పూర్‌లోని చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు భూపాలపల్లి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలను సందర్శించి, ఆయా శాఖల విధులు, బాధ్యతలు, పరిపాలనా తీరును తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల ప్రచారం, మీడియా సమన్వయం, ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో పౌర సంబంధాల శాఖ పాత్ర గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టరేట్ అనేది ప్రభుత్వ పరిపాలనకు కేంద్రమని, కలెక్టర్ నేతృత్వంలో వివిధ శాఖల అధికారులు ప్రజలకు సేవలు అందిస్తారని వివరించారు. ఇలాంటి యాత్రలు పుస్తక జ్ఞానంతో పాటు ఆచరణాత్మక జ్ఞానాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, పౌర సేవల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైతన్య ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

23న తాడిచర్లలో గ్రామసభ భూసేకరణ

పునరావాసంపై ప్రజాభిప్రాయ సేకరణ

మల్హర్, నవంబర్ 12(జనంసాక్షి) తాడిచెర్ల టీజీ జెన్‌కో బొగ్గుగని 500 మీటర్ల ప్రమాదకర ప్రాంత పరిధిలోని 231.33ఖ ఎకరాల భూసేకరణ, పునరావాసంపై ఈ నెల 23న ఉదయం 11 గంటలకు తాడిచెర్ల పాత బస్టాండ్ (పాత బంగ్లా) వద్ద గ్రామసభ నిర్వహించనున్నారు. ఈ మేరకు అధికారులు నోటీసులు విడుదల చేసి గ్రామపంచాయతీ కార్యాలయం, గ్రామ కూడలిలో అంటించారు. భూ నిర్వాసితులు, రైతులు, గ్రామస్తులు తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు తెలియజేయాలని కోరారు. గత నెలలో సర్వే పూర్తికాక గ్రామసభ వాయిదా పడటంతో, ఈసారి కూడా వాయిదా పడుతుందేమోనని నిర్వాసితులు ఆందోళన చెందుతున్నారు. ఈసారైనా గ్రామసభ నిర్వహించి, అర్హులకు పరిహారం, పునరావాసం కల్పించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వారు కోరుతున్నారు.

అద్భుతప్పిన ద్విచక్ర వాహనం ఒకరికి తీవ్ర గాయాలు



చెన్నారావుపేట, నవంబర్ 12 (జనం సాక్షి): ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని ఎల్లాయ గూడెం గ్రామ శివారు మాధవ నగర్ కాలనీ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. మండలంలోని శంకరం తండాకు చెందిన తేజావత్ శ్రీను ద్విచక్ర వాహనంపై పాపయ్యపేట గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా మాధవనగర్ కాలనీ వద్ద ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడిపోయాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే అప్రమత్తమైన 108 సిబ్బంది పైలట్ వైనాల నాగరాజు, ఈఎంటి ప్రవీణ్ లు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద బాధితుడికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆపద సమయంలో సకాలంలో స్పందించి బాధితుడికి వైద్య సహాయం అందించిన 108 సిబ్బందిని స్థానికులు అభినందించారు.

అటవీ భూముల జోలికి వస్తే జైలే

అటవీ అధికారి కోటేశ్వర్ హెచ్చరిక



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): అటవీ భూముల జోలికి వస్తే జైలు పాలవుతారని అటవీ అధికారి కోటేశ్వర్ హెచ్చరిక జారీ చేశారు. భూపాలపల్లి మండలం అజంనగర్ పరిధిలోని పోలంపల్లి బీటు, ముత్తారం అటవీ బ్లాకు, కొనంపేట చెరువు పరిసరాల్లోని రక్షిత అటవీ భూమిని ఆక్రమించి అమ్మేందుకు ముత్తారం గ్రామానికి చెందిన కొందరు ప్రయత్నించడంతో అటవీ శాఖ అప్రమత్తమైంది. ఆ ప్రాంతంలో హెచ్చరికతో కూడిన ఫ్లెక్సీ ఏర్పాటు చేసి, భూమిని కాపాడేందుకు కందకాలు తవ్వించారు. త్వరలోనే అక్కడ మొక్కలు నాటనున్నారు. ఈ సందర్భంగా అజంనగర్ అటవీ అధికారి ఎం. కోటేశ్వర్ మాట్లాడుతూ.. అటవీ భూమి ఎవరి సొత్తు కాదని, దానిని కొనడం, అమ్మడం, సాగు చేయడం చట్ట ప్రకారం నేరమని తెలిపారు. సదరు భూమి పూర్తిగా తమ ఆధీనంలో ఉందని, ఆక్రమణకు ప్రయత్నించిన వారిపై కఠినమైన కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. ఎవరైనా అమ్ముతామని మోసం చేస్తే నమ్మవద్దని సూచించారు.అటవీ భూముల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

సింగపురం ఇందిరకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సింగపురం వెంకటయ్య



స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 12 (జనం సాక్షి) : స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిరా జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు సింగపురం వెంకటయ్య గురువారం సింగపురం ఇందిరకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుచూ కేక్ కట్ చేసి ఇందిరా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ సింగపురం నాగయ్య, కొత్తపెల్లి భిక్షపతి, వసంత్, నలిమెల ఏలియా,తాటికొండ సంపత్, కల్లకోలు బాలరాజు, మహిళ అధ్యక్షురాలు జోత్న్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ చేయూత పింఛన్లు: జిల్లా కలెక్టర్ కె.హరిత



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 12(జనంసాక్షి): జిల్లాలో అర్హులైన ప్రతి పేదవారికి చేయూత పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఆసిఫాబాద్ మండలంలో అన్ని గ్రామపంచాయతీలలోని లబ్ధిదారులకు ఏర్పాటు చేసిన చేయూత పింఛన్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యురాలు కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎండి.అహ్మద్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ కామ్దే అనిల్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిన్ అహ్మద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి చేయూత పింఛన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. చేయు తపించనుల కొరకు 9 వేల 466 దరఖాస్తులు రాగా 8 వేల 540 మంది దరఖాస్తుదారులు అర్హులుగా ఉన్నారని, మిగతా దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. చేయూత పించను పథకం అనేది సమాజంలోని అత్యంత బలహీనవర్గాలను రక్షించేందుకు ఉద్దేశించబడిందని, ప్రజావాణి కార్యక్రమంలో ఎక్కువ దరఖాస్తులు పింఛన్ల మంజూరు కొరకు వచ్చేవని, వాటి సంఖ్య తగ్గుతుందని తెలిపారు. ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ చేయూత పింఛన్ల మంజూరీ ప్రక్రియ అనేది నిరంతరంగా కొనసాగుతుందని, దివ్యాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలు వారికి ఎంతో ఆసరా ఉంటుందని, సామాజిక భద్రతతో కూడిన జీవితాన్ని గడిపేందుకు అవసరమైన రోజువారి కనీస అవసరాలకు ఆర్థిక మద్దతు ఇవ్వడానికి ఈ పథకం ఉపయోగపడుతుందని తెలిపారు. ఎవరి మీద ఆధారపడకుండా పించను ద్వారా బ్రతికేందుకు దోహదపడుతుందని, చేయూత పింఛన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, డి పి ఎం రామకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, వార్డు కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఈనెల 16 సోమవారంన పిల్లల ప్రజావాణి

కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (జనం సాక్షి) :బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని నవంబరు 16 సోమవారం రోజు న హనుమకొండ కలెక్టరేట్‌లో పిల్లల ప్రజా వాణి నిర్వహించనున్నట్టు కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. బాలల హక్కులపై సమాజంలో అవగాహన పెంపొందించి, వారి సమస్యలపై ప్రతి ఒక్కరిలో బాధ్యతను పెంపొందించేందుకు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, యూనిసెఫ్ భాగస్వామ్యంతో పనిచేస్తున్న అలయన్స్ ఫర్ చైల్డ్ రైట్స్ (ఏసీఆర్), రాష్ట్ర నోడల్ సంస్థ 'మహిత' సహకారంతో సోమవారం రోజున కలెక్టరేట్‌లో సాధారణ ప్రజావాణి ప్రాంగణంలోనే పిల్లల కోసం ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేస్తున్నట్లు, తద్వారా తమ విద్య, ఆరోగ్యం, పోషణ, రక్షణ, ప్రాథమిక సౌకర్యాలు, సంక్షేమ పథకాల లబ్ధి తదితర అంశాలకు సంబంధించి నేరుగా తెలియజేసి వినతిపత్రాలు సమర్పించాలని కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తెలిపారు.

ఎస్ఐ అరుణ్‌ను సన్మానించిన జూలుకుంట్ల శిరీష్ రెడ్డి



స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 12 (జనం సాక్షి) : స్టేషన్ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన గూడ అరుణ్‌ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, రంగరాయిగూడెం సర్పంచ్ జూలుకుంట్ల శిరీష్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ మండలానికి చెందిన సర్పంచ్‌లతో కలిసి నూతనంగా వచ్చిన ఎస్సై అరుణ్‌ను హృదయపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా జూలుకుంట్ల శిరీష్ రెడ్డితో పాటు సర్పంచులు ఎస్ఐ అరుణ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తాటికొండ తానేదారుపల్లి చంద్రు తండా మీదికొండ గ్రామాలకు చెందిన సర్పంచులు జోగు సంపత్ కుమార్, మంతెన హరిత ఇంద్రసే నారెడ్డి, సుజన శ్రీనివాస్, నాయకులు ఇంద్రారెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

వినూత్న ఆలోచనలకు నిపుణుల మార్గదర్శకత్వం

ములుగులో విజయవంతంగా ముగిసిన ఇన్నోవేషన్ పంచాయతీ

జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి



ములుగు ప్రతినిధి, నవంబర్ 12(జనంసాక్షి) గ్రామీణ ఆవిష్కర్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తమ వినూత్న ఆలోచనలను వ్యాపార అవకాశాలుగా తీర్చిదిద్దుకునేందుకు ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి సూచించారు. గురువారం ములుగు జిల్లాలో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టిజిఐసి) ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమానికి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ఆవిష్కర్తలు, యువత, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల మహిళలు తమ సృజనాత్మక ఆలోచనలకు ఆచరణ రూపం కల్పించేందుకు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన ఆవిష్కర్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 40 మందికి నిపుణులు ముఖాముఖి మార్గదర్శకత్వం అందించారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలను కలుపుతూ తొమ్మిది విడతల్లో నిర్వహించిన ఇన్నోవేషన్ పంచాయతీ ద్వారా 800కు పైగా ముఖాముఖి సంప్రదింపులు నిర్వహించడంతో పాటు 70 మందికి పైగా స్థానిక మెంటార్లను గుర్తించి అనుసంధానం చేశారు. ములుగులో నిర్వహించిన తొమ్మిదో విడతతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ హెడ్ ఆఫ్ ఇన్నోవేషన్స్ సోహెల్ ఖాన్, గ్రాస్‌రూట్ ఇన్నోవేషన్స్ విభాగం లీడ్ రమేష్ గౌడ్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

తాసిల్దార్ కుసుమ రవీందర్



గోవిందరావుపేట నవంబర్12(జనం సాక్షి) : రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయిత ధరలకే సన్నబియ్యాన్ని వ్యాపారులు విక్రయించాలి అధిక ధరలకు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని తహసీల్దార్ కుసుమ రవీందర్ అన్నారు. గురువారం తాహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తహసిల్దార్ రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలైన బి పి టి 66/- ,ఆర్ ఎన్ ఆర్ 74/-, జే ఎస్ ఆర్ 79/- రకాలు కిలోకు పైన పేర్కొన్న విధంగా వ్యాపారులు విక్రయించాలి.అంతేకాక సూపర్ మార్కెట్లు పెద్ద పెద్ద కిరాణాలు తదితర ప్రదేశాలలో వినియోగదారులకు ధరలు తెలిసే విధంగా బోర్డులను పెక్సీలను ఏర్పాటు చేయాలి.బియ్యం ధరలపై ప్రభుత్వ అధికారులు నిరంతర పర్యవేక్షణ ఉంటుంది.అదేవిధంగా గ్రామాలను చౌక ధరల దుకాణాల వద్ద కూడా బియ్యం ధరలను నిర్ణయించే పట్టికలను ఏర్పాటు చేయాలి.తనతోపాటు ఆర్ఐ లే కాకుండా జిల్లా కేంద్రం నుండి అడిషనల్ కలెక్టర్ డి ఆర్ డి ఏ తదితర సంబంధిత శాఖల అధికారులు కూడా నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. కావున వ్యాపారులు ఏమాత్రం అలసత్వం ప్రదర్శించకుండా అప్రమత్తతో వ్యవహరించి ప్రభుత్వ నిర్ణీత ధరలకు సన్నబియ్యాన్ని విక్రయించాలి. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తో పాటు ఆర్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు నిరంతర స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం

16వ వార్డు ఏటిగడ్డ తండా సమీపంలోని వాటర్ ఫిల్టర్ బెడ్‌ను ఆకస్మికంగా పరిశీలన

మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్



మహబూబాబాద్, నవంబర్ 12(జనం సాక్షి): మహబూబాబాద్ పట్టణ ప్రజలకు నిత్యం తాగునీటిని అందించే 16వ వార్డు ఏటిగడ్డ తండా సమీపంలోని వాటర్ ఫిల్టర్ బెడ్‌ను మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిల్టర్ బెడ్ నిర్వహణ, నీటి శుద్ధి ప్రక్రియ, అక్కడి ప్రస్తుత పరిస్థితులపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఫిల్టర్ బెడ్‌ను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ, నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించే విషయంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మహబూబాబాద్ పట్టణంలో ఎక్కడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా రూ. 20 లక్షల వ్యయంతో ఫిల్టర్ బెడ్‌కు నూతన మోటార్‌ను ఏర్పాటు చేయడం ద్వారా నీటి సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపరిచామని తెలిపారు. మహబూబాబాద్ పట్టణ ప్రజలకు నిరంతరాయంగా స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు మున్సిపల్ యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు కౌన్సిలర్ నీరుటి హైమా లక్ష్మీనారాయణ, 28వ వార్డు కౌన్సిలర్ బొల్లు రాజు, స్థానిక వార్డు కౌన్సిలర్ పద్మ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు



ఏటూరునాగారం, నవంబర్ 12 (జనంసాక్షి). మండలంలోని దొడ్ల కొత్తూరు గ్రామంలో గుడుంబా తయారీ స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు నిర్వహించారు. ఏటూరునాగారం ఎస్సై బి మహేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ దాడుల్లో 4.000 లీటర్ల బెల్లం పానకం, 200 లీటర్ల గుడుంబాను పట్టుకొని ధ్వంసం చేశారు. అక్రమ గుడుంబా తయారు చేసే వారిపై, కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ప్రాధాన్యత ఇవ్వాలి



ఆత్మకూర్ నవంబర్ 12(జనం సాక్షి): రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో నిజమైన నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలి! అర్హులైన పేదలు, వికలాంగులను గుర్తించి ఇళ్లు మంజూరు చేయాలి – – ఆత్మకూరు టీడీపీ మండల అధ్యక్షులు మరిగిద్దె రాజేశ్వర్ రావు డిమాండ్ చేశారు. ఆత్మకూరు మండలంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో నిజమైన నిరుపేదలకు న్యాయం చేయాలని కోరుతూ ఆత్మకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆత్మకూరు టీడీపీ మండల అధ్యక్షులు మరిగిద్దె రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిజమైన నిరుపేదలకు ఆశాకిరణంగా నిలవాలని అన్నారు. ఇళ్ల కేటాయింపుల్లో ఎలాంటి రాజకీయాలకు, వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలకు తావులేకుండా, అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలను నిష్పక్షపాతంగా గుర్తించి ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.ముఖ్యంగా పెద్దాపూర్ గ్రామానికి చెందిన సిద్దోజి రాజమౌళి వికలాంగులని, ఆయనకు సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇలాంటి నిరుపేద, వికలాంగ కుటుంబాలను ప్రత్యేకంగా గుర్తించి, మానవతా దృక్పథంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అధికారులను కోరారు.ప్రజాప్రతినిధులు, అధికారులు ఎలాంటి స్వార్థ ప్రయోజనాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిజంగా ఇల్లు అవసరమైన ప్రతి నిరుపేద కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం రాజకీయాలకు అతీతంగా, అర్హులైన పేదల సంక్షేమం కోసం పారదర్శకంగా అమలు కావాలని కోరుతున్నామని మరిగిద్దె రాజేశ్వర్ రావు స్పష్టం చేశారు.

నూతన ఎస్సై కుమారస్వామిని సన్మానించిన బీజేపీ నాయకులు



ఆత్మకూర్ నవంబర్ 12 (జనం సాక్షి): ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కుమారస్వామి ని బీజేపీ ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కుమారస్వామి ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలంలో శాంతిభద్రతలు మరింత మెరుగుపడాలని, ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజలకు, పోలీస్ వ్యవస్థకు మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, ఆర్టీఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రావణ్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు ఇర్ర్ల సదానందం, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, యువమోర్చా మండల అధ్యక్షులు రాచర్ల నరేష్, మాచర్ల స్వామి, పోగుల యాదగిరి, పోగుల రత్నాకర్, సంగరబోయిన సందీప్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆదాయం స్వాహా ఆరోపణలు

వార్డు అధికారిపై సస్పెన్షన్ వేటు

రూ.1,13,452 ఆస్తి పన్ను మొత్తాన్ని మున్సిపల్ ఖజానాలో జమ చేయకపోవడంపై చర్యలు

వరంగల్ ఎంజీఎం, నవంబర్ 12 (జనంసాక్షి): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వసూలు చేసిన ఆస్తి పన్ను మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 43వ డివిజన్, కాశిబుగ్గ సర్కిల్-1 వార్డు అధికారి ఎం.ఏ. గఫార్ ఖాన్‌ను సస్పెండ్ చేస్తూ ప్రత్యేక అధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఉత్తర్వులు జారీ చేశారు.సదరు వార్డ్ ఆఫీసర్ వసూలు చేసిన రూ.1,13,452 ఆస్తి పన్ను మొత్తాన్ని మున్సిపల్ ఖజానాలో జమ చేయకపోవడాన్ని తీవ్ర ఆర్థిక క్రమశిక్షణా ఉల్లంఘనగా పరిగణిస్తూ, సమగ్ర విచారణ నిమిత్తం ఈ చర్యలు తీసుకున్నారు.సస్పెన్షన్ తక్షణమే అమల్లోకి వస్తుందని, తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కొనసాగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సస్పెన్షన్ కాలంలో సంబంధిత అధికారి హనుమకొండలోనే ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉండాలని, అనుమతి లేకుండా కేంద్రాన్ని విడిచి వెళ్లరాదని ఆదేశించారు. అలాగే తన వద్ద ఉన్న మున్సిపల్ రికార్డులు, పన్ను వసూలు రిజిస్టర్లు, రశీదు పుస్తకాలు, నగదు తదితరాలను సంబంధిత అధికారులకు అప్పగించాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆదాయం విషయంలో ఎలాంటి అవకతవకలు, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, ప్రజాధనం పరిరక్షణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిందేనని ఈ చర్య ద్వారా ప్రత్యేక అధికారి స్పష్టం చేసారు.

దివ్యాంగ పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలి

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై కీలక బాధ్యత ఉంది మండల స్థాయి క్రీడా పోటీల్లో ఎంఈఓ రఘుపతి



చిట్యాల, నవంబర్ 12(జనం సాక్షి): ప్రత్యేక అవసరాలు గల (దివ్యాంగ) పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని మండల విద్యాధికారి (ఎంఈఓ) కోడపాక రఘుపతి సూచించారు. సమగ్ర శిక్ష తెలంగాణ పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని 'భవిత' సెంటర్లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు కుర్చీ, పరుగుపందెం, క్యారమ్స్, చెస్, బాతు నడక, కప్ప గంతులు తదితర విభాగాల్లో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎంఈఓ హాజరయ్యారు. చిన్నారులతో కలిసి క్రీడలు ఆడి వారిలో మానసిక ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎంఈఓ రఘుపతి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్య, సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకుంటూ పిల్లలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. క్రీడలతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందుతాయని తెలిపారు. ప్రతి చిన్నారిలోనూ ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి ప్రోత్సహించినప్పుడే వారు ఉన్నత స్థాయికి చేరుకోగలరని పేర్కొన్నారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు ఎంఈఓ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీఎస్ఎస్ చిట్యాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి, జూకల్ ప్రధానోపాధ్యాయులు గిరిగాని కృష్ణ, ఎంపీపీఎస్ హెడ్ మాస్టర్ రవీందర్, ఉపాధ్యాయులు నీలిమారెడ్డి, సుజాత, కల్పన, అనిల్ కుమార్, ఐఈఆర్పీ సంద మహేందర్, స్పెషల్ ఎడ్యుకేటర్స్ అమనగంటి రాజేష్, చింతల మహేందర్, ఫిజియోథెరపిస్ట్ రమాదేవి, కేర్ టేకర్ కళావతి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా వారియర్ కుటుంబానికి

అండగా ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



ములుగు ప్రతినిధి, నవంబర్ 12(జనంసాక్షి). సోషల్ మీడియా వారియర్ ముసిపెద్దిదేవేంద్ర పై అక్రమ కేసును ఖండించిన కాకుల మర్రి లక్ష్మణ్ బాబు దేవేందర్ కుటుంబాన్ని పరామర్శించి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పిన కాకులమర్రి లక్ష్మణ్ బాబు, రాజకీయాల్లో నాయకుడు అంటే కేవలం ఎన్నికలప్పుడు కనిపించే వ్యక్తి కాదు, కార్యకర్త, కార్యకర్తలు కుటుంబం కష్టంలో ఉన్నప్పుడు ముందు నిలబడే వ్యక్తిగా అలాంటి నాయకత్వానికే నిదర్శనంగా నిలిచింది ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి తెలంగాణలో రాజ్యాంగం కంటే రాజకీయ కక్షే ఎక్కువగా కనిపిస్తోంది. ప్రత్యర్థులను భయపెట్టడానికి, సోషల్ మీడియాలో ప్రశ్నించే గొంతులను నొక్కడానికి పోలీసు వ్యవస్థను, చట్టాలను అడ్డగోలుగా వాడుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియా వారియర్ మసీపెద్ది దేవేందర్ రావు స్వగ్రామమైన పంచోతుకులపల్లికి కాకులమర్రి లక్ష్మణ్ బాబు నేరుగా వెళ్లి మాసిపెద్ది దేవేందర్ రావు ఇంటికి వెళ్లి, ఆయన తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. వృద్ధులైన ఆ తల్లిదండ్రుల కళ్లలోని ఆందోళనను చూసి, "మీ కొడుకు ఒంటరి కాదు, మీ వెనుక కెసిఆర్ మొత్తం బిఆర్ఎస్ పార్టీ మేమున్నాం" అని భరోసా ఇచ్చారు. దేవేందర్ భార్యకు, కూడా అదే ధైర్యం చెప్పారు. టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు సోషల్ మీడియా వారియర్స్‌కు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ వారికి అండగా ఉంటుందని కాకులమర్రి లక్ష్మణ్ బాబు హామీ ఇచ్చారు. ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు చెప్పిన మాటలు కుటుంబానికి కొండంత అండగా నిలిచాయి. "మీకు బిఆర్ఎస్ పార్టీ ఉంది, కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఉన్నారు. మొత్తం బిఆర్ఎస్ పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుంది. ములుగు జిల్లాలో ఎవరికి ఏ ఆపద వచ్చినా నేను ఉన్నాను" అని ఆయన అన్న మాటలు కేవలం మాటలు కావు, ఒక నాయకుడి బాధ్యతకు నిదర్శనం. ముసిపెద్ది దేవేందర్ పై అక్రమ కేసు పెట్టి భయపెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ పరామర్శ ఒక స్పష్టమైన సందేశం. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని బెదిరింపులకు పాల్పడినా బీఆర్ఎస్ కార్యకర్తల గొంతును నొక్కలేరు అని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు స్పష్టం చేశారు. ఏ కార్యకర్తకు ఆపద వచ్చిన నేనున్నానంటూ ముందుకు వచ్చే నాయకుడే కాకులమర్రి లక్ష్మణ్ బాబు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాటి కృష్ణయ్య, కాకులమర్రి ప్రదీప్ రావు, కొమరం ధనలక్ష్మి, జిల్లా యూత్ నాయకులు బాడిషా నాగ రమేష్, ఎండి వలీ బాబా, చిట్టి మల్ల సమ్మయ్య, యలవర్తి శ్రీనివాసరావు, మోహన్ రాథోడ్, ములుగు టౌన్ అధ్యక్షులు చెన్న విజయ్, కొత్తూరు మాజీ ఎంపీటీసీ మాసి పెద్ది పుష్ప సత్యనారాయణ రావు, కాసిం దేవ్ పేట సర్పంచ్ భూక్య నిరోష అమర్ సింగ్, ములుగు మండల ఉపాధ్యక్షులు బాబు, కవ్వంపల్లి మాజీ సర్పంచ్ మాలోతు రవీందర్, సర్పంచ్ కాంటెస్ట్ కాండేట్ దెబ్బకట్ల ప్రియాంక రాజు, పెగడపల్లి సర్పంచ్ కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అల్లం బక్కారెడ్డి, బిక్కినేని మలహర్రావు, బిక్కినేని చిన్నమలహోలు రావు, బిక్కినేని మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాసరావు, 4 వార్డు సభ్యులు భూక్య మమత సుమన్, సీనియర్ నాయకులు కళ్లెం శ్రీను, మాజీ వార్డు మెంబర్, 7వార్డు సభ్యులు బిఆర్ఎస్ యూత్ లీడర్ అజార్, అక్రమ్, నాయకులు భూక్య రవీందర్, సంధ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య ఐటిఐలో ఎంఎస్ఎఫ్ చైతన్య సమావేశం

జనగామ జిల్లా ఇన్చార్జి వేల్పుల సూరన్న



స్టేషన్ ఘన్‌పూర్ , నవంబర్ 12 (జనం సాక్షి) : స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఆదిత్య ఐటిఐలో ఎంఎస్ ఎఫ్ నూతన నిర్మాణం ఎంఎస్ ఎఫ్ చైతన్య సమావేశం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుర్రం నవీన్ మాదిగ అధ్యక్ష తన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా జాతీయ నాయకులు, జనగామ జిల్లా ఇన్చార్జ్ వేల్పుల సూరన్న హాజరై మాట్లాడుతూ వేల్పుల సూరన్న మాట్లాడుతూ వృత్తివిద్య కోర్సులోనూ ఉన్నతమైన స్థాయిలో చదువుకొని ప్రభుత్వపర మైన కేటగిరి(2) లో రిజర్వేషన్లను సాధించి భవి ష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాడి సాధించిన ఎస్సీ వర్గీకరణను మన వర్గాలు సంపూర్ణంగా సాధించుకోవాలని అన్నారు.రెండు రోజుల్లోనియో జకవర్గంలోని మండల ఎంఎస్ఎఫ్ కమిటీల్లో పాల్గొని అందులో భాగస్వాములై ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు ఆరూరి శ్రీనివాస్ మాదిగ,నల్ల ఉపేందర్ మాదిగ, చాడ ఏలియా, శ్రీధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

జిఎం కార్యాలయంలో బొగ్గు నాణ్యత వారోత్సవాలు



శ్రీరాంపూర్(జనంసాక్షి): ఏరియా సింగరేణి జిఎం కార్యాలయంలో క్వాలిటీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం బొగ్గు నాణ్యత వారోత్సవాలు 2026 ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఏరియా జిఎం శ్రీనివాస్ ముఖ్యఅతిధిగా పాల్గొని క్వాలిటీ పతాకాన్ని ఆవిష్కరించి ఉద్యోగులు,అధికారులతో కలిసి బొగ్గు నాణ్యత ప్రతిజ్ఞ నిర్వహించారు.అనంతరం జిఎం మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి సంస్థగా పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవాలి అంటే నాణ్యత తప్పని సరి అన్నారు.ఇతర బొగ్గు ఉత్పత్తి సంస్థలు ప్రైవేట్ సంస్థలు తక్కువ రేటుకు బొగ్గు సరఫరా చేస్తున్నందున వినియోగదారులను కాపాడుకోవటం నాణ్యత తోనే సాధ్యం అన్నారు.ఒప్పందం మేరకు వినియోగదారునికి నాణ్యమైన బొగ్గు సరఫరా చేయకపోతే వినియోగదారులను కోల్పోవడమే కాదు పెద్ద ఎత్తున పెనాల్టీలు కట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. దాదాపుగా క్షేత్రస్థాయి నుంచి అందరూ కలిసికట్టుగా క్వాలిటీ నిర్వహణకు కృషి చేయాలని కోరారు. శ్రీరాంపూర్ ఏరియా వ్యాప్తంగా అన్ని గనులు విభాగాలలో నవంబర్ 12 నుంచి 16 వరకు ఈ క్వాలిటీ వారోత్సవాల ద్వారా ఉద్యోగులందరూ బొగ్గు నాణ్యత కు కృషిచేసేలా ఈ వారోత్సవాల్లో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. 2024-2025 ఆర్థిక సంవత్సరం గ్రేడ్ సాటిస్ఫాక్షన్‌లో సింగరేణిలోనే శ్రీరాంపూర్ ఏరియా మొదటి స్థానంలో నిలవగా 2025-26 లో రెండవ స్థానంలో నిలిచిందన్నారు.క్వాలిటీ విభాగం క్షేత్రస్థాయిలో దృష్టి సారించి శ్రీరాంపూర్ తిరిగి మొదటి స్థానంలో నిలచేలా కృషి చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రెటరీ బాజీ సైదా,ఎస్ ఓ టు జీఎం కృష్ణ ప్రసాద్,డీజీఎం అనిల్ కుమార్,రాజన్న, ఏరియా క్వాలిటీ ఇంఛార్జ్ శ్రీధర్ రావు,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సత్యనారాయణ,ఏరియా సెక్యూటరీ ఆఫీసర్ హనుమాన్ గౌడ్,ఏరియా సర్వేయర్ నర్సింగ రావ్,పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్,డీవై పీఎం క్రాంతి కుమార్,పిట్ సెక్రెటరీ సందీప్,జీఎం కార్యాలయ ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

కనులు మూయకముందే
కానరాని లోకానికి చెత్త కుప్పలో పసికాందు



చింతల మానేపల్లి నవంబర్ 12 (జనం సాక్షి) మండలంలోని దింద గ్రామంలో చెత్త కుప్పలో వెలుగు చూసిన పసికాందు చింతలమానపల్లి ఎస్సై కమలాకర్ తెలిపిన వివరాల ప్రకారం దింద గ్రామంలో పెళ్లికాని ఒక ప్రేమ జంటకు జన్మించిన మగ శిశువును ఎవరికి తెలియకుండా ఊరికి దగ్గర ఉన్న చెత్తకుప్పలో పడేశారు పసి పాప శవాన్ని కుక్కలు ఈడ్చుకో తింటున్న క్రమంలో గ్రామస్తులు గ్రహించి పోలీసులకు సమాచారం అందించారని తెలిపారు ఇట్టి విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అంబేద్కర్ విగ్రహం ఎదుట ఉన్న సామూహిక స్థలాన్ని కబ్జా నుంచి కాపాడాలి

తాండూర్ డిప్యూటీ తహసీల్దార్ కల్పనకు కొమ్ముగూడెం గ్రామస్తుల వినతి
గతంలో సర్వే చేసి ప్రజా అవసరాల స్థలంగా తేల్చినా మళ్లీ ఆక్రమణకు యత్నం
ప్రశ్నించిన గ్రామస్తులపై దౌర్జన్యం, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపణ



తాండూర్, నవంబర్ 12(జనం సాక్షి) గ్రామ ప్రజల సామూహిక కార్యక్రమాల కోసం కేటాయించిన స్థలాన్ని కబ్జా నుంచి కాపాడి, తమకు న్యాయం చేయాలని కొమ్ముగూడెం గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తాండూర్ తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ కల్పనకు వినతిపత్రం అందజేశారు.

గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం..

అచ్చులాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొమ్ముగూడెంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ఉన్న ఖాళీ స్థలంలో గత కొన్నేళ్లుగా గ్రామస్తులంతా కలిసి అంబేద్కర్ జయంతి, బతుకమ్మ, దసరా, వినాయక చవితి తదితర పండుగలు, సామూహిక వేడుకలను నిర్వహించుకుంటున్నారు. అయితే అదే గ్రామానికి చెందిన దుర్గం చిన్నమ్మ కుటుంబం ఆ స్థలాన్ని ఆక్రమించుకుందని గ్రామస్తులు ఆరోపించారు. స్థలం విషయంలో ప్రశ్నించిన వారిని దూషిస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని, తమపై దాడి చేసేందుకు కూడా ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సర్వే నివేదిక ఉన్నా మళ్లీ ఆక్రమణ:

ఈ స్థల వివాదంపై 2025 మార్చి నెలలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా, కలెక్టర్ ఆదేశాలతో తాండూర్ తహసీల్దార్ కార్యాలయ ఆర్ఐ, సర్వేయర్లు స్థలాన్ని పరిశీలించి సర్వే నిర్వహించారు. సదరు స్థలం దుర్గం చిన్నమ్మ కుటుంబానికి చెందింది కాదని, గ్రామ ప్రజల సామూహిక అవసరాల కోసం కేటాయించినదేనని అధికారులు స్పష్టమైన నివేదిక ఇచ్చారు. అయితే ప్రస్తుతం ఆనాటి అధికారులు బదిలీ కావడంతో, ఇన్ని నెలల తర్వాత సదరు కుటుంబం మళ్లీ స్థలాన్ని ఆక్రమిస్తూ దౌర్జన్యానికి పాల్పడుతోందని గ్రామస్తులు వాపోయారు. ఉన్నతాధికారులు గతంలో ఇచ్చిన సర్వే నివేదికను పరిశీలించి స్థలాన్ని పరిరక్షించాలని, భవిష్యత్తులో గ్రామంలో ఎలాంటి ఘర్షణలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో పాల్గొన్నవారు:

ఈ వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు జాడి పద్మ, దుర్గం మీనా, జాడి సుజాత, జాడి ఝాన్సీ, అఖిల, విద్య, డోలి టెక్నపల్లి రంజిత్, పెరుగు రమేష్, డోలి చోదన్, దుర్గం లింగయ్య, దుర్గం శంకర్, డోలి రాజన్న, దుర్గం తిరుపతి, అక్కపెల్లి రజిత ఉన్నారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి
విగ్రహ ధ్వంసాన్ని ఖండించిన విశ్వకర్మ మహాసభ
నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి



నస్పూర్(జనంసాక్షి): మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం చింతగుంట గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడాన్ని అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ మంచిర్యాల జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ చారి మాట్లాడుతూ ఈ ఘటన విశ్వబ్రాహ్మణులతో పాటు సమస్త హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్యగా పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కర్ణకంటి నర్సింహా చారి,జిల్లా నాయకులు తెలికుంట్ల రాజా చారి,కొండపర్తి రామ్మోహన్ చారి,నరెడ్ల శ్రీనివాస్,మునిగంటి సత్యనారాయణ,ఎర్రోజు సాయిరాం,చేల్లోజు సుగుణాకర్, కొత్తూరి రాజమౌళి, వసంతుల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంతమంది పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారు ?

కాంగ్రెస్ నాయకులకు సూటి ప్రశ్న



పాలకుర్తి, నవంబరు 12(జనంసాక్షి) కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మండలంలో ఎంత మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని భారత రాష్ట్ర సమితి మండల నాయకులు ప్రశ్నించారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు నవీన్, ఎఫ్ఎస్సీఎస్ చైర్మన్ బొబ్బాల అశోక్ రెడ్డి మాట్లాడారు. మండలంలో నిలువ నీడలేని నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇళ్లను మంజూరి చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్లు డ్రా పద్ధతిన అసలు సిసలైన పేదలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. మండలంలో పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మాణంలో నాణ్యత లేకుండా నిర్మించారని పేర్కొనడం సిగ్గు చేటన్నారు. పాలకుర్తి, దర్దెపల్లి, కొండాపురం, కోతులబాదు, ఈరవెన్ను లాంటి గ్రామాల్లో ఇళ్లులేని పేదలకు డ్రా పద్ధతిన ఎంపిక చేసినట్లు తెలిపారు. ఏ ఒక్క బీఆర్ఎస్ నాయకులు గాని, కార్యకర్తలకు ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులకు అవగాహన లేకపోవడం వల్లనే బీఆర్ఎస్ నాయకులపై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.ఈ సమావేశంలో నాయకులు కొండాపురం, గుడికుంటతండ సర్పంచులు గద్దం కిరణ్ కుమార్. బానోతు మహేందర్, వీరమనేని సోమేశ్వరావు, పాపారావు, మాజీ సర్పంచు బొమ్మగాని కొంరయ్య, కారుపోతుల వేణు, పాలకుర్తి ఉపసర్పంచు గాదెపాక కిరణ్, దొంత మల్ల గణేష్, ఎండి, రాజ్మాహ్మద్, ఎలమకంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి
సర్పంచ్ పోలవేణి తిరుపతి
నీలాయపల్లిలో ఇంకుడు గుంతలు, పశువుల నీటి తొట్టెల ఏర్పాటు



తాండూర్, నవంబర్ 12(జనం సాక్షి) భూగర్భ జలాల నీటి శాతాన్ని పెంచడమే లక్ష్యంగా గ్రామ ప్రజలందరూ సమష్టిగా పనిచేయాలని నీలాయపల్లి గ్రామ సర్పంచ్ పోలవేణి తిరుపతి పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ పరిధిలోని చేతిపంపుల వద్ద ఇంకుడు గుంతల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు.అలాగే, ఎండల తీవ్రత దృష్ట్యా పశువుల దాహార్తిని తీర్చడానికి పశు వైద్యాధికారి నరసింహ గారి సూచనల మేరకు గ్రామంలో అనువైన స్థలాన్ని గుర్తించి నీటి తొట్టెలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోలవేణి తిరుపతి మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావం వల్ల రానున్న రోజుల్లో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున గ్రామ ప్రజలు నీటిని ఏమాత్రం వృధా చేయకూడదని సూచించారు. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకుంటూ భూగర్భ జలాలను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాపల్లి సతీష్, పంచాయతీ సెక్రెటరీ రంజిత్, గ్రామ పెద్దలు రాజం మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేను పరిశీలించిన తహసిల్దార్ జి జగదీశ్వర్



ఏటూరునాగారం, నవంబర్ 12(జనంసాక్షి) మండల పరిధిలోని కొండాయి గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వేను తహసిల్దార్ జి జగదీశ్వర్ పరిశీలించారు. గ్రామ సర్పంచ్‌తో, గ్రామంలోని రైతులతో మరియు గ్రామ పెద్దలతో రీ సర్వే గురించి మాట్లాడుతూ.. సర్వే నిర్వహించు క్రమంలో హద్దులను సరిగా సర్వేర్లకు చూపించాలని తెలిపారు. సర్వే నిర్వహిస్తున్న సర్వేయర్లకు సలహాలు సూచనలు చేస్తూ రీ సర్వే నిర్వహించినప్పుడు చుట్టుప్రక్కల రైతులు ఉండే విధంగా చూసుకోవాలని రైతుల వారిగా వివరాలు సక్రమంగా రికార్డుల యందు నమోదు చేసుకోవాలని లాంగిట్యూడ్/లాటిట్యూడ్ లను సరిగా నమోదు చేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ కిరణ్ కుమార్, కె ధనలక్ష్మి గిర్దవార్లు, కె గంగరాజు జీపీవో, ఆలం మానస సర్పంచ్, కాక వెంకన్న మాజి సర్పంచ్, లైసెన్స్ సర్వేయర్లు, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

హెచ్ఎం బూరుగుపల్లి శ్రవణ్ కుమార్



నెక్కొండ, నవంబర్ 12 (జనం సాక్షి): నెక్కొండ మండల కేంద్రంలోని విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు, ప్రశ్నించే తత్వాన్ని, పరిశీలనా సామర్థ్యాన్ని అలవర్చాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీల సందర్భంగా ఆయన ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులు ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలిస్తూ, ప్రశ్నించడం ద్వారా విషయాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో విజ్ఞానంపై ఆసక్తిని, తార్కిక ఆలోచనా శక్తిని, శాస్త్రీయ వైఖరిని పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. పాఠశాల స్థాయిలో మార్త హర్షిని మహమ్మద్ సన, దలధుల యశ్వంత్ లు ప్రతిభ చాటి మండల స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, గీత, యాకయ్య, వెంకట్రాజం, దయాకర్, రమేష్, సునీత తదితరులు పాల్గొన్నారు. మండలంలోని రెడ్లవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనూ సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలను ప్రధానోపాధ్యాయులు సురేష్ ప్రారంభించి మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

చేనేత ఐక్యవేదిక దామెర అధ్యక్షునిగా గబ్బట రవీందర్ ఎన్నిక

హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



ఎల్కతుర్తి నవంబర్ 11 జనం సాక్షి మండలంలోని దామెర గ్రామానికి చెందిన గబ్బెట రవీందర్ ను చేనేత కార్మిక ఐక్యవేదిక గ్రామ అధ్యక్షునిగా గబ్బెట రవీందర్ ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర నాయకులు వెంకటేష్ అన్నారు ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలో అతిపెద్ద గ్రామం అయినా దామేర గ్రామానికి చెందిన రవీందర్ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తి చేసినట్లు గ్రామస్తులు తెలిపారు ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ నా ఎన్నిక పట్ల గ్రామ కుల సంఘ బాంధవులు నాయకులు సహకరించినందుకు చేనేత కార్మికుల హక్కుల కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు చేనేత కార్మిక ఉద్యమం కోసం పోరాడుతూ నాపై ఉన్న సీనియర్ల దేశంతో నడుచుకొని నడుచుకొని వారి సహకారాలతో ముందుకు తీసుకొని సంఘ సభ్యుల ఆలోచన మేరకు నడుసుకుంటానని ఈ సందర్భంగా రవీందర్ అన్నారు ఈ కార్యక్రమంలో. కుల సంఘ నాయకులు వెంకటేష్ శ్రీనివాస్ బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

చిత్తడి నేలల సరిహద్దులను క్షేత్రస్థాయిలో గుర్తించి సంరక్షణకు చర్యలు చేపట్టాలి

రెండు రోజుల్లోగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి, నవంబర్ 12(జనంసాక్షి): జిల్లాలోని చిత్తడి నేలల (వెట్‌ల్యాండ్స్) సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ వాటి సరిహద్దులను కేవలం రికార్డులకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో భౌతికంగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి చిత్తడి నేలల కమిటీ సమావేశంలో జిల్లా అటవీ అధికారి నిఖిత తో కలిసి చిత్తడి నేలల గుర్తింపు, సరిహద్దుల నిర్ధారణ, నోటిఫికేషన్ ప్రక్రియపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ సుప్రీంకోర్టు ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులు, ప్రభుత్వ మెమోకు అనుగుణంగా జిల్లాలోని చిత్తడి నేలల సరిహద్దులను భౌతికంగా నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు. స్పేస్ అప్లికేషన్ సెంటర్ అట్లాస్ ద్వారా గుర్తించిన చిత్తడి నేలలు, నీటి వనరులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి హద్దులను స్పష్టంగా గుర్తించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి నిఖిత జిల్లాలోని చిత్తడి నేలల ప్రస్తుత స్థితిగతులు, సరిహద్దుల నిర్ధారణ ప్రక్రియలో సాధించిన పురోగతిని వివరించారు. ట్రాక్ ద్వారా గుర్తించిన మొత్తం 433 చిత్తడి నేలల్లో 340 చిత్తడి నేలలు వరంగల్ జిల్లా పరిధిలో ఉన్నాయని తెలిపారు. వీటిలో 292 చిత్తడి నేలలకు సంబంధించిన ఫైళ్లను రూపొందించి వెట్‌ల్యాండ్స్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసినట్లు, నాలుగు చిత్తడి నేలల సరిహద్దుల నిర్ధారణ పూర్తయినట్లు వివరించారు. అదేవిధంగా రెండు చిత్తడి నేలల నోటిఫికేషన్ కోసం ముసాయిదా ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు.సరిహద్దుల నిర్ధారణలో ఎదురవుతున్న సమస్యలు, జాప్యానికి గల కారణాలపై సమగ్ర నివేదిక అందించాలని కలెక్టర్ నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాక్ ద్వారా గుర్తించిన అన్ని చిత్తడి నేలలకు సంబంధించి క్షేత్రస్థాయిలో భౌతిక సరిహద్దుల నిర్ధారణ చేపట్టేందుకు నీటిపారుదల, రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులు సమన్వయంతో రెండు రోజుల్లోగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని స్పష్టం చేశారు.అలాగే వెట్‌ల్యాండ్స్ (సంరక్షణ మరియు నిర్వహణ) నియమాలు--2017 ప్రకారం చిత్తడి నేలల నోటిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు.చిత్తడి నేలలు, నీటి వనరుల పరిరక్షణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి నిఖిల, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి,నీటిపారుదల అధికారులు సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపిడిపోలు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

ట్రాక్టర్ల ర్యాలీని ప్రారంభించిన ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పాలం రాజేందర్





మహా ముత్తారం నవంబర్ 12 (జనం సాక్షి) అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రాక్టర్ల ర్యాలీని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పొలం రాజేందర్ ప్రారంభించారు. గురువారం నవంబర్ 15 నుంచి 18 వరకు నల్గొండలో జరగనున్న 36వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలనే లక్ష్యంతో ఈ ర్యాలీ నిర్వహించారు. రైతాంగ సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, రైతు ఉద్యమానికి ప్రజల మద్దతును కూడగట్టేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పొలం రాజేందర్ మాట్లాడుతూ దేశానికి వెన్నెముకగా నిలుస్తున్న రైతాంగం నేడు అనేక సమస్యలను ఎదుర్కొంటోందని అన్నారు. వ్యవసాయ పెట్టుబడులు విపరీతంగా పెరగడం, పంటలకు గిట్టుబాటు ధరలు లభించకపోవడం, సాగునీటి సమస్యలు, అప్పుల భారం, ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కాలంటే వ్యవసాయ రంగాన్ని పరిరక్షించడంతో పాటు రైతులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా ఆదివాసీ, గిరిజన రైతులు ఎదుర్కొంటున్న భూమి, అటవీ హక్కులు, సాగునీరు, జీవనోపాధి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై దేశవ్యాప్తంగా ఐక్య ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నల్గొండలో జరగనున్న 36వ జాతీయ మహాసభలు దేశ రైతాంగ ఉద్యమానికి నూతన ఉత్సాహాన్ని, దిశానిర్దేశాన్ని అందిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మహాసభల్లో రైతాంగ సమస్యలపై విస్తృత చర్చ జరగాలని, రైతుల హక్కుల సాధనకు భవిష్యత్తు పోరాట కార్యాచరణ రూపొందించాలని ఆకాంక్షించారు. జిల్లాలోని రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములై జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దామెర రమేష్,జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి తాడగొండ. రమేష్ రైతులు సాగర్, రమేష్, రాకేష్, రజినీకాంత్, వెంకట్, రాజ్యం, భాస్కర్, దామెర నరేష్, దామెర సుదర్శన్, పెద్ది మోహన్, చరణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహారం అందించడంలో శ్రద్ధ తీసుకోవాలి: వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యసాయి



నెక్కొండ, నవంబర్ 12(జనం సాక్షి): నెక్కొండ మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాల బాలికల కళాశాల వసతి గృహాలను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించారు,ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థినులకు అందిస్తున్న ఆరోగ్య సంరక్షణ సేవలు, పౌష్టికాహారం నాణ్యత, వసతి సౌకర్యాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు,విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి, వారికి అందిస్తున్న ఆహారం, ఇతర సౌకర్యాల గురించి వారి మాటల్లో అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం ఎంతో అవసరమని, వారికి నాణ్యమైన ఆహారం అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు,వసతి గృహాల్లో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు,అనంతరం విద్యార్థినులతో కలెక్టర్ ముచ్చటించి వారి సమస్యలు, సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. చలికాలంలో ఆరోగ్య పరిరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చలి నుంచి రక్షణ పొందేందుకు వెచ్చని దుస్తులు ధరించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థినులకు సూచించారు. గిరిజన సంక్షేమ కళాశాల వసతి గృహాల్లోని విద్యార్థినులకు జిల్లా కలెక్టర్ 50 దుప్పట్లను (బ్లాంకెట్లు) పంపిణీ చేశారు.ఈ పర్యటనలో బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత రెడ్డి, డీటీడీఓ నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల పౌష్టికాహారంపై కేంద్ర కొనుగోలు విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి

హనుమకొండ డిఆర్ఓకు ఏఐఎస్ఎఫ్ వినతి

హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (జనం సాక్షి) : ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే పౌష్టికాహారంపై కోతలు విధిస్తూ, అధిక ధరలకు నాసిరకం సరుకులను సరఫరా చేస్తున్న ఎన్ఏసీఓఎఫ్ కేంద్ర కొనుగోలు విధానాన్ని ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ఏఐఎస్ఎ **హనుమకొండ** జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బాష బోయిన సంతోష్ మాట్లాడుతూ గతంలో జిల్లా పర్చేస్ కమిటీ ద్వారా తక్కువ ధరలకు నాణ్యమైన సరుకులను కొనుగోలు చేసి విద్యార్థులకు మెరుగైన ఆహారం అందించేవారని, ప్రస్తుతం ఎన్ఏసీఓఎఫ్ విధానం కారణంగా అధిక ధరలకు నాసిరకం సరుకులు సరఫరా అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా విద్యార్థులకు అందించే గుడ్లు, అరటిపండ్లు, చికెన్ వంటి పౌష్టికాహార పదార్థాల మెనూలో కోతలు విధించడం అన్యాయమని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గతంలో మాదిరిగా జిల్లా పర్చేస్ కమిటీ ద్వారా నాణ్యమైన సరుకులను సరసమైన ధరలకు కొనుగోలు చేసే విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎన్ఏసీఓఎఫ్ ద్వారా సరఫరా అవుతున్న సరుకుల నాణ్యత, ధరలపై సమగ్ర విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమస్యల పరిష్కారం కోసం ఈరోజు హనుమకొండ జిల్లా కలెక్టర్ అందుబాటులో లేని కారణంగా జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్ కు ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని భాషబోయిన సంతోష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్, శ్రీపతి వినయ్, వేల్పుల చరణ్, జిల్లా సమితి సభ్యులు మల్లెబోయిన రామ్ చరణ్, కస్తూరి పవన్ చారి, అరికెల శాంతికుమార్, కేశవేణి సాత్విక్, రావుల చరణ్, ఆలేటి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు మాత్రమే కాదు
ఓటరుగా నమోదైన ప్రతీ ఒక్కరికీ సామాజిక బాధ్యత

స్వీప్ నోడల్ అధికారి, డిడబ్ల్యుఓ ఈపి ప్రేమలత



ములుగు ప్రతినిధి, నవంబర్ 12(జనంసాక్షి) గురువారం ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "ఓటరు నమోదు మరియు ఓటు యొక్క ప్రాముఖ్యత " పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్వీప్ ములుగు జిల్లా నోడల్ ఆఫీసర్ మరియు జిల్లా సంక్షేమ అధికారి ఈపి ప్రేమలత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా స్వీప్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఉద్దేశ్యం, దాని ప్రాముఖ్యత ను వివరించారు. 18 సం.లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరుగా నమోదైన ప్రతీ ఒక్కరూ తప్పకుండా తమ ఓటును వినియోగించుకోవాలని, ఎందుకంటే ఓటు హక్కు మాత్రమే కాదు, ఓటరుగా నమోదైన ప్రతీ ఒక్కరికీ సామాజిక బాధ్యత అన్నారు. ఓటరుగా నమోదైన ప్రతీ ఒక్కరూ తప్పకుండా ఓటు వేస్తే అది సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని, కావున మనమంతా బాధ్యతగా ఓటు నమోదు శాతాన్ని పెంచాలని సూచించారు. చివరగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో భారత ఎన్నికల సంఘం నియమావళిని అనుసరించి ఓటు ప్రాముఖ్యతను అందరికీ వివరిస్తామని, ఓటు శాతం పెంచడానికి మావంతు ప్రయత్నం చేస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, సఖి (ఒఎస్సీ) సిఏ లావణ్య, డిసిపియు పిఓ(ఎన్ఐసి)ఎన్ హరికృష్ణ, సి హెచ్ ఎల్ సూపర్వైజర్ వి సుదర్శన్, సి హెచ్ హెల్ కేసు వర్కర్ వై చంటి, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందుతాయి

మేడిపల్లి ఆశ్రమ పాఠశాలలో ఘనంగా ఐటీడీఏ డివిజన్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

రెండు రోజుల పాటు బాలబాలికలకు వివిధ క్రీడా పోటీలు సుమారు 200 మంది విద్యార్థుల ఉత్సాహభరిత పాల్గొనడం



కాటారం నవంబర్ 13 (జనం సాక్షి) :విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నాగసాగర్, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ ఆకాంక్షించారు. ఏటూరునాగారం ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి ఆటలు, క్రీడా పోటీలు గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేడిపల్లిలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో డివిజన్ పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 200 మంది బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ క్రీడా పోటీల్లో మొదటి రోజు గురువారం బాలికలకు, రెండవ రోజు శుక్రవారం బాలురకు వివిధ క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న డిటిడబ్లుఓ నాగసాగర్, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, కాటారం ఎస్సై శ్రీనివాస్, మేడిపల్లి సర్పంచ్ గడవేని పవిత్ర క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, జట్టుగా పనిచేసే తత్వం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏటీడీఓ శివకృష్ణ, మేడిపల్లి ఆశ్రమ పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్ రెడ్డి, కాళేశ్వరం పీజీహెచ్ఎం బాలకృష్ణ, మద్దిమడుగు/మాదారం పీజీహెచ్ఎం స్వరూప, భూపాలపల్లి ఎస్ఓ వజ్జ నారాయణ, మేడిపల్లి పీడీ బానోత్ వీరన్న, జూనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ పోరిక, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి చొరవతో
మానసిక వికలాంగుల జీవితంలో వెలుగులు



ధర్మసాగర్ నవంబర్ 12 (జనం సాక్షి) మండల అధికార ప్రతినిధి ప్రమోద్ పాల్ పోలుమారి పంచాయతీ కార్యదర్శి ఆకారపు సురేష్ ప్రస్తుతం హన్మకొండ జిల్లాలో ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు గతంలో కషగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్నపుడు సయ్యద్ అమీర్ బిడ్డ కొడుకులు ఏలీషా బీ యాకుబ్ బాబా మానసిక వికలాంగులు నిరుపేద కుటుంబం సధరం సర్టిఫికెట్ అంటే ఏంటో తెలియదు వాళ్ళు కార్యదర్శిని అడగలేదు కానీ కార్యదర్శి ఆకారపు సురేష్ చొరవ తీసుకొని వారిని మీ సేవా కేంద్రంలోలో అప్లై చేపించి అప్పటి డి ఆర్ డి ఓ శ్రీనివాస్ సార్ ని కలిపించి వారికి సధరం ఇప్పించటం జరిగింది వాటి ద్వారా ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్ కార్యక్రమంలో అప్లై చేసుకోగనా ఈ రోజు ధర్మసాగర్ మండలం కేంద్రంలోలో గౌరవ స్టేషన్ ఘనపూర్ ఎం ఎల్ ఏ కడియం శ్రీహరి వరంగల్ ఎంపీ కావ్య గారి చేతుల మీదుగా వికలాంగుల పెన్షన్ ప్రొసీడింగ్స్ అందుకున్నారు ఈ సందర్భంగా పిల్లల తండ్రి అమీర్ మాట్లాడుతూ ఎం ఎల్ ఏ ఎంపి కలెక్టర్ సిఈ ఓ ఇంచార్జి అడిషనల్ కలెక్టర్ శేషాద్రి సార్ డి ఆర్ డి ఓ మీన శ్రీనివాస్ ఎంపీడీవో ఎం ఆర్ ఓ ఎం పి ఓ అప్పటి కార్యదర్శి సురేష్ ప్రస్తుతం కార్యదర్శి రమేష్ గత మరియు ప్రస్తుత సర్పంచ్ లు ఇమామ్ బీ సత్తార్ లకు కృతజ్ఞతలు తెలియజేసారు.

తెలంగాణ ఆడబిడ్డలను అవమానిస్తే చూస్తూ ఊరుకోం

మల్లంపల్లి బిఆర్ఎస్ మండల్ యూత్ అధ్యక్షుడు మొర్రి రాజుయాదవ్



ములుగు ప్రతినిధి, నవంబర్ 12(జనంసాక్షి). సోషల్ మీడియా వేదికగా అమెరికాలో ఉండే రాజ్ బోడ అనే వ్యక్తి తెలంగాణ ఉద్యమ కారిణి మధుప్రియ, శివజ్యోతి పట్ల మరియు ఇతర కళాకారుల పట్ల చేసిన వ్యాఖ్యలు మొత్తం తెలంగాణ ఉద్యమకారులను అవమానించడమే అని బిఆర్ఎస్ మల్లంపల్లి మండల యూత్ ప్రెసిడెంట్ మొర్రి రాజుయాదవ్ అన్నారు. దేశంలో భావప్రకటన స్వేచ్ఛా, వాక్ స్వాతంత్ర్యం ఉన్నది కానీ, ఆ పేరు మీద వ్యక్తుల వ్యక్తిత్వం పట్ల ఇష్టం ఉన్నట్టు మాట్లాడడం చాలా దుర్మార్గం. మధుప్రియ చిన్న వయసు నుండే గద్దర్అన్న వెంట నడిచి, కెసిఆర్ తో పలు వేదికలు పంచుకుని తన పాటలతో తెలంగాణ సమాజాన్ని చైతన్యవంతం చేసింది. అటువంటి ఆడబిడ్డ పట్ల విదేశాల్లో ఉంటూ ఎంజాయ్ చేసే ఒక వ్యక్తితో దుర్భాష లాడించడం ఈ చర్య వెనుక ఉన్న వారి దిగజారుడుతనంగా భావించాల్సి ఉంటుందని అన్నారు. నిజంగా బోడ రాజుకి ఏదైనా రాజకీయ అభిప్రాయాలు ఉంటే వెలిబుచ్చవచు కానీ కేసీఆర్ ను అభిమానిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకురావడం నచ్చి కళాకారులు వారి వెంట నడిస్తే ఇంత అక్కసు ఎందుకని ప్రశ్నిస్తున్నాం. ఈ చర్య వెనుక అధికార పార్టీ వ్యక్తులు ఉండే ఉద్దేశ పూర్వకంగా మాట్లాడించినట్టుగా అర్థమవుతుంది అన్నారు. లేదంటే చిన్నతనం నుండే ఉద్యమంలో పాల్గొన్న మధు ప్రియ పట్ల అత్యంత అవమానకరంగా ఒక వ్యక్తి మాట్లాడితే కనీసంగా ఈ రాష్ట్ర అధికారిక ప్రభుత్వం స్పందించడం లేదు. ఒక అమెరికాలో ఉండే వ్యక్తి తెలంగాణ మహిళలపట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే తెలంగాణలో ఉండే మహిళా నాయకులు కూడా ఖండించకపోవడం చాలా బాధాకరం మరియు అనుమానాలకు తావిస్తున్నది అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ కళాకారులు, మేధావులు అందరూ కేసీఆర్ వెంట నడుస్తారేమో అనే భయంతో ఇట్లా మాట్లాడించి అవమానించి వెనక్కి తగ్గేలా చేద్దామని చేసే ప్రయత్నాలు ఏవీ ఫలించవు. పరోక్షంగా బిఆర్ఎస్ అభిమానులను, కేసీఆర్ వెంట నడిచే కళాకారులను, మేధావులను ఇబ్బంది పెట్టాలని చూస్తే ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించడంలో ఉద్యమ సమయంలో కళాకారుల పాత్ర ఎంత చెప్పిన తక్కువే అలాంటి ఉద్యమకారులను అవమానిస్తే చూస్తూ ఊరుకోము. కొంతమంది కిరాయి మనుషులతో తిట్టిస్తూ, తెలంగాణ ఉద్యమంలో భాగమైన వారి మనోస్థైర్యాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారని అన్నారు. రాజ్ బోడ మీద కేసు నమోదు చేసి అతన్ని అరెస్ట్ చేయాలి. అతని వెనక ఎవరు ఉండి నడిపిస్తున్నారనేది కూడా బయటపెట్టి వారి పై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏది ఏమైనా రానున్న రోజుల్లో తెలంగాణ గడ్డమీద తెలంగాణ ఆత్మాభిన జెండా అయిన గులాబీ జెండా ఎగురవేయడం ఖాయం అని తెలిపారు.


సీసీ రోడ్ల నిర్మాణ పనులను

క్షేత్రస్థాయిలో పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ జె సంపత్



ములుగు ప్రతినిధి, నవంబర్ 12(జనంసాక్షి). ములుగు మున్సిపాలిటీ పరిధిలోని జీపంతరావుపల్లి, గణేష్ లాల్ పల్లి ప్రాంతాల్లో నగరాభివృద్ధి పథకంలో భాగంగా చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని, నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి, పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు, కౌన్సిలర్ సిలువేరు సాంబయ్య, ఇంజనీరింగ్ సెక్షన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు





ఎమ్మార్వో జగదీశ్వర్

ఏటూరునాగారం, నవంబర్ 12(జనంసాక్షి). బియ్యం అధిక ధరలకు విక్రయిస్తే అలాంటి వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానిక ఎమ్మార్వో జగదీశ్వర్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పౌర సరఫరా శాఖ ఆదేశానుసారం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు పట్టికలో పొందుపరిచిన విధంగానే బియ్యం అమ్మకాలు చేపట్టాలన్నారు ప్రతి కిరాణం షాపులో బియ్యం వ్యాపార సంస్థల యందు ఈ సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ప్రజలు పట్టికను అనుసరిస్తూ బియ్యం కొనుగోలు చేయాలన్నారు. వ్యాపారస్తులు నిబంధనలను అతిక్రమించిన సూచిక బోర్డులను తొలగించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని ఎమ్మార్వో హెచ్చరించారు.

ప్రతి కిరాణా షాప్‌లో ధరల పట్టిక ఏర్పాటు చేయాలి

మండల తహసీల్దార్ వేణుగోపాల్



సూగూర్ వెంకటాపురం నవంబర్ 12(జనం సాక్షి):- వెంకటాపురం తహసీల్దార్ కార్యాలయంలో మండల తహసీల్దార్ వేణుగోపాల్ విలేకరుల సమక్షంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వేణుగోపాల్ విలేకరులతో మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు బియ్యం ధరలు ఖరారు చేసినట్లు తెలిపారు

ఖరారు చేసిన ఎంఆర్,పి ధరలు (కిలోకు):

- బి పి టి / కె ఎన్ ఎం - రూ. 66/-
- ఆర్ ఎన్ ఆర్ / తెలంగాణ సోన - రూ. 74/-
- జై శ్రీ రాం - రూ. 79/-

పైన తెలిపిన విదంగా ఉన్నాయని అన్నారు. "నిర్ణయించిన ధర కంటే ఎక్కువకు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి దుకాణంలో ధరల బోర్డు తప్పనిసరి ఉండాలని అన్నారు.బ్రాండ్ పేరుతో అదనపు వసూలు చేయకూడదని,26 కిలోల బస్తాపై ఎం ఆర్ పి తప్పనిసరిగా ఉండాలి" అని స్పష్టం చేశారు. ప్రజలు ఎక్కడైనా ఎక్కువ ధరకు అమ్మినా, తూకంలో మోసం జరిగినా వెంటనే తహసీల్దార్ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని విలేకరుల ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు."విలేకరుల సమక్షంలో ప్రభుత్వం ధరలు ప్రకటించడం హర్ష నియం అనీ అన్నారు.ఈ ధరలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా ప్రతి గ్రామంలో అమలు అయ్యేలా అధికారులు తనిఖీలు చేయాలి. పేద ప్రజలను దోచుకునే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ టి. నేతాజీ, ఆర్ ఐ విష్ణు విలేకరులు పాల్గొన్నారు.

ఆర్థిక పరిపుష్టితోనే పాడుపు సంఘాల అభివృద్ది

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



పాలకుర్తి, నవంబరు 12 (జనంసాక్షి) మహిళా పొదుపు సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఆర్థిక పరిపుష్టి కల్పిస్తుందని, స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని విష్ణుపురం, విస్నూరు, చెన్నూరు గ్రామాల్లో రూ.30 లక్షల ఖర్చుతో నిర్మించిన మహిళా భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ఒక్కో మహిళా సమైక్య భవనానికి రూ. 10 లక్షల చొప్పున నిధులు మంజూరి చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలను అందిస్తోందని అన్నారు. మహిళల ఆర్థిక సాధికారిత కోసం ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా సమైక్య భవనాలు కేవలం సమావేశాలకు పరిమితం కాకుండా, నూతన ఆలోచనలకు ఈ భవనాలు దోహదపడుతాయని అన్నారు. మహిళల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళల పేరుతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేస్తుందని అన్నారు. మహిళా శక్తి క్యాంటీన్లు, మహిళలు అభివృద్ధి చెందేందుకు పెట్రోలు బం కులు, బస్సులను అద్దెకు నడుపుకోవడానికి ప్రభుత్వం మహిళా సంఘాలకు అందచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు వల్లెపు అనూష, బాలగాని రజిత, కారుపోతుల శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పోగు శ్రీనివాస్, రాపాక సత్యనారాయణ, బాలగాని యాకన్న, వల్లెపు రవి తదితరులు పాల్గొన్నారు.

వేసవి విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాలి

ఓవర్‌లోడ్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేయాలి

ఆసిఫాబాద్‌లో నూతన ఎస్ఈ, ఈఆర్వో కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించిన టీజీ ఎన్పీడీసియల్ సిఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 12(జనంసాక్షి): కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, విద్యుత్ రెవెన్యూ కార్యాలయం భవన నిర్మాణ పనులను తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని, నాణ్యత ప్రమాణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పనులను పూర్తి చేసి కార్యాలయాలను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్షలో రాబోయే వేసవిలో ఎల్‌నినో ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలని సిఎండీ సూచించారు. ఓవర్‌లోడ్‌కు గురవుతున్న విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లను ముందుగానే గుర్తించి అవసరమైన చోట అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పథకానికి సంబంధించిన విద్యుత్ కనెక్షన్ల కోసం ప్రత్యేక లైన్ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అన్‌మ్యూన్డ్ వర్కర్లకు రూ.10 లక్షల గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకున్నందుకు యూనియన్ నాయకులు సిఎండీకి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరగా, సిఎండీ సానుకూలంగా స్పందించారు. అనంతరం సర్కిల్ పరిధిలో విద్యుత్ సరఫరా పరిస్థితి, తక్కువ వోల్టేజీ సమస్యలు, వినియోగదారుల ఫిర్యాదులు, సిబ్బందికి సంబంధించిన సమస్యలపై అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొమరం భీమ్ సర్కిల్ ఉత్తమ్ జాడే, ఎస్ఏఓ దేవీదాస్, డి ఈ లు సుధాకర్, నాగరాజు, ఏడిఈలు, ఏ ఈలు, అకౌంట్స్ అధికారులు, యూనియన్ నాయకులు, ఓ అండ్ ఏం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదేళ్ల వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ప్రభుత్వంపై విమర్శలు

రాష్ట్రాన్ని దోచుకున్నది కేసీఆర్ కుటుంబమే కాళేశ్వరం పేరుతో ప్రజాధనం కొల్లగొట్టారు

నిర్మల్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మట్మల్యే బొజ్జు పటేల్



నిర్మల్ జిల్లా బ్యూరో, నవంబరు 12 (జనంసాక్షి): పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన తప్పులు, అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వేదం బొజ్జు పటేల్ విమర్శించారు. పదేళ్ల పాటు రాష్ట్ర సంపదను దోచుకున్న కేసీఆర్ కుటుంబం ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల ప్రజాధనం వృథా చేశారని ఆరోపించారు. నిర్మల్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేసీఆర్ కుటుంబంపై ఉందన్నారు. తమ పాలనలో జరిగిన తప్పిదాలను ప్రశ్నించకుండా, ప్రస్తుత ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందని తెలిపారు. రైతులకు రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రాధాన్యమని, రైతుల ఆర్థిక ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రస్తుత ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు.

ప్రజలకు వాస్తవాలు తెలుసు.. విమర్శలతో ప్రయోజనం లేదు!

అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంతవరకు అమలు చేశారో బీఆర్ఎస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని బొజ్జు పటేల్ హితవు పలికారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, కేవలం ఆరోపణలు, విమర్శలతో ప్రజల విశ్వాసాన్ని పొందలేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు గత పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి, అభివృద్ధి వైఫల్యాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సంమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, పట్టణ అధ్యక్షుడు ఆకుల హరీష్, గణేష్ నాందేడపూ చిన్న, ఇమ్రాన్ ఉల్లఖాన్, అజర్, దశరథ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు .

ఆరోగ్య లక్ష్యాలను గడువులోగా సాధించాలి: డిఎంహెచ్ఓ డా ,,రాజేందర్

నిర్మల్ బ్యూరో ,నవంబర్ 12,(జనంసాక్షి) జిల్లాలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, ప్రభుత్వ వైద్య పథకాల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య కార్యక్రమాల అమలులో వెనుకబడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పరిష్కరించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు అందేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.



సమావేశంలో వైద్యాధికారులు డాక్టర్ నయాన రెడ్డి, డాక్టర్ రాజా రమేష్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రాకేష్, డాక్టర్ సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

గుడికుంట చెరువు శిఖం కబ్జాకు యత్నం..!

పాలం పేరుతో ప్లాట్ల ఎత్తుగడ

జవహర్ నగర్ చెందిన ఓ వ్యక్తి ద్వారా సర్వే నంబర్ 359లో మట్టి నింపుతూ వచ్చాడు. గతంలో వేసిన హద్దురాళ్లను తొలగించారు. అడిగిన రైతులను బెదిరింపులకు పాల్పడ్డారు. ఐబి మరియు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి కబ్జా చేసిన భూమి చెరువులోనే ఉందని నిర్ధారించినా శాశ్వత చర్యలు తీసుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్లాట్లు చేస్తే అందరికీ అనుమానం వస్తుందని వ్యవసాయం చేస్తున్నట్లుగా రాత్రికి రాత్రే దున్నించి అందులో మక్క గింజలు వేశారు. చెరువు శిఖాన్ని పొలంగా మార్చేసి, క్రమంగా ప్లాట్లుగా మార్చాలన్నదే అతని ఎత్తుగడగా కనిపిస్తోందని స్థానికులు అంటున్నారు. ఈ వ్యవహారంపై అప్పట్లో పలు వార్తాపత్రికల్లో వరుస కథనాలు ప్రచురితం కావడంతో జిల్లా ఉన్నతాధికారులు మళ్లీ స్పందించారు.

బోర్డు పెట్టినా ఆగని ఆక్రమణ

వార్తా కథనాలను ఆధారంగా చేసుకుని ములుగు జిల్లా కలెక్టర్ సదరు భూమిని స్వాధీనం చేసుకోవాలని వెంకటాపూర్ ఎమ్మార్వోకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఎమ్మార్వో సదరు స్థలంలో "ఇది ప్రభుత్వ భూమి" అని బోర్డు పెట్టారు. చెరువు శిఖం భూమి ప్రభుత్వానిదేనని, ఎవరూ ఆక్రమించకూడదని స్పష్టం చేశారు. కలెక్టర్ ఆదేశం, ఎమ్మార్వో బోర్డుతో ఇక కబ్జా ఆగిపోతుందని రైతులు భావించారు. కానీ అక్కడే అసలు కథ మొదలైంది. బోర్డు పెట్టినా, ఆదేశాలు ఇచ్చినా కబ్జాదారుడు లెక్కచేయడం లేదు. పేపర్లో కథనాలు వచ్చినప్పుడు మాత్రమే అధికారులు హడావిడి చేస్తున్నారు, తదనంతరం ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.

అధికారులపైనే కేసులు పెట్టిన అక్రమార్కుడు

కబ్జాదారుడు ఇక్కడితో ఆగలేదు. కలెక్టర్ ఆదేశాలను సైతం లెక్కచేయకుండా వెంకటాపూర్ రెవిన్యూ, ఐబీ, పోలీస్ అధికారులపైన కోర్టులో కేసు వేసి వారిని నానా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిసింది. ప్రభుత్వ భూమిని కాపాడిన అధికారులనే నిందితులను చేయాలని చూడటం చూసి స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని కాపాడితే అధికారులకే కేసులు ఎదురైతే ఇక ముందు ఏ అధికారి ధైర్యంగా ముందుకు వస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. కోర్టు కేసుల పేరుతో అధికారులను భయపెట్టి, రైతులను బెదిరించి మళ్లీ కబ్జా కొనసాగించాలన్నదే అతని వ్యూహంగా కనిపిస్తోందని వారు అంటున్నారు.

ఆయకట్టు రైతుల ఆందోళన

ఎక్కడో హైదరాబాద్ లో ఉన్న వ్యక్తి ఇక్కడ భూమి కలిగి ఉండడం, అది కూడా చెరువు శిఖం భూమిలో మట్టిపోసి రియల్ ఎస్టేట్ వ్యాపారానికి రెడీ చేయడం చూస్తుంటే ఈ ప్రాంతంలో భూకబ్జాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని రైతులు అంటున్నారు. చెరువును పూడ్చి ప్లాట్లు వేస్తే ఆయకట్టు రైతుల పరిస్థితి ఏంటని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ చెరువు నీటితోనే మా పొలాల్లో పంటలు పండుతున్నాయని,చెరువును కబ్జా చేస్తే ఆయకట్టు రైతుల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నలు కురిపిస్తున్నారు.చెరువు లేకపోతే తమ బతుకులు రోడ్డున పడతాయని స్థానిక రైతులు ఆందోళన చెందుతున్నారు.

కలెక్టర్ చొరవ తీసుకొని శాశ్వత పరిష్కారం చూపాలి

కలెక్టర్ ఆదేశాలు, ఎమ్మార్వో బోర్డు తర్వాత కూడా కబ్జా ప్రయత్నాలు ఆగకపోవడం, పైగా అధికారులపై కేసులు వేయడం ఈ వ్యవహారం వెనుక ఎంత పెద్ద అండదండలు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చనే అనుమానం ప్రజల్లో కలుగుతోంది. అధికారులు స్పందించి ఖరారు చేసిన ఎఫ్టిఎల్ పరిధిలో ట్రెంచ్ లేదా ఫెన్సింగ్ వేసి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుకుంటున్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని చెరువు శిఖం భూమిని పూర్తిగా స్వాధీనం చేసుకుని, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారులపై కబ్జాకోరు వేసిన కేసులను వెంటనే కొట్టేయడంతోపాటు చెరువు శిఖం భూమిని కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్న సదరు వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని వెంకటాపూర్ మండల ప్రజలతో పాటు స్థానిక ప్రజలు కోరుతున్నారు.



విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి క్రీడలు కీలకం

- డీజీఎం గోవర్ధన్ రెడ్డి

నిర్మల్, టౌన్ నవంబర్ 12: (జనం సాక్షి) : ఎస్.ఆర్. ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు 'ఏపెక్స్ 2కే26' ఘనంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి అకాడమీ డీజీఎం గోవర్ధన్ రెడ్డి, డీన్ రాంబాబు, జోనల్ ఇన్‌చార్జ్ శిరీష, ప్రిన్సిపాల్స్ సుధాకర్, అర్చన తదితరులు హాజరయ్యారు.

ములుగు మున్సిపాలిటీలో అడ్డగోలుగా పెంచిన ఇంటి, వాణిజ్య పన్నులను వెంటనే తగ్గించాలి

ములుగు ప్రతినిధి, నవంబర్ 12(జనంసాక్షి) : ములుగు మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నులు, వాణిజ్య భవనాల పన్నులను భారీగా పెంచడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 16వ తేదీ నుంచి చేపట్టనున్న 48 గంటల నిరాహార దీక్షకు మద్దతుగా గురువారం ములుగు పట్టణ కేంద్రంలో కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ములుగు మున్సిపాలిటీ అర్బన్ అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆత్మకూరి క్రాంతి కుమార్ హాజరై వ్యాపారులు, వాణిజ్య సంస్థల యజమానులను కలిసి పన్నుల పెంపుతో ఎదురవుతున్న సమస్యలను వివరించారు. నవంబర్ 16 నుంచి చేపట్టనున్న 48 గంటల నిరాహార దీక్షకు వ్యాపారులు, ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ములుగు మున్సిపాలిటీలో భువన్ సర్వే పేరుతో వాణిజ్య భవనాలు, ప్రైవేట్ పాఠశాలలు, నివాస గృహాలపై సుమారు 800 శాతం వరకు పన్నులు పెంచడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిరు వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలు, ప్రైవేట్ విద్యాసంస్థలపై ఈ పన్నుల భారం తీవ్ర ప్రభావం



చూపుతుందని తెలిపారు. ఈ పన్నుల పెంపు కేవలం భవన యజమానులకే పరిమితం కాకుండా అద్దెల రూపంలో వ్యాపారులు, విద్యా ఫీజుల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రులు, వస్తువుల ధరల రూపంలో వినియోగదారులపై కూడా పరోక్షంగా భారం మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో విలీనమైన పరిసర గ్రామాల ప్రజలు సైతం ఈ పన్నుల పెంపు ప్రభావాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, మాజీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భూక్యా జవహర్ లాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్రాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల కృష్ణాకర్ రావు, ములుగు మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు, వావిలాల జనార్ధన్, కట్టయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

ఐసీటీ ఉద్యోగులకు ఐదు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- క్వాలిటెక్ థర్డ్ పార్టీ ఏజెన్సీని రద్దు చేయాలి : వెలిశాల క్రిష్ణమాచారి

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 12(జనంసాక్షి): తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఐసీటీ ఉద్యోగులకు గత ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ ఐసీటీ ఉద్యోగుల యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెలిశాల క్రిష్ణమాచారి డిమాండ్



చేశారు. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి ని కలిసి ఐసీటీ ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ ఐసీటీ ఉద్యోగులకు గత ఏడాది మార్చి నెల వేతనంతో పాటు, ఈ ఏడాది జూలై నుంచి అక్టోబర్ వరకు మొత్తం ఐదు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. నెలల తరబడి వేతనాలు అందకపోవడంతో ఉద్యోగులు అప్పుల ఊబిలో కూరుకుపోయి కుటుంబ పోషణ భారాన్ని మోయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్ణయించిన ఆర్డర్ ప్రకారం కనీసం నిర్ణీత వేతనాలైనా చెల్లించేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు థర్డ్ పార్టీ ఏజెన్సీ క్వాలిటెక్ కంపెనీ అరకొర వేతనాలు చెల్లిస్తూ, ఉద్యోగులకు చట్టబద్ధంగా అందాల్సిన ఈఎస్ఐ, పీఎఫ్ ఇతర అలవెన్సులు చెల్లించకుండా శ్రమదోపిడీకి పాల్పడుతోందని విమర్శించారు.



పట్టభద్రుల సేవే లక్ష్యం యువత ఆశయ సాధనకు కృషి

- బహుజన బిడ్డకు పట్టం కట్టండి ఉద్యమ ఆకాంక్షల సాధనే లక్ష్యం
- ఎమ్మెల్సీ అభ్యర్థి నలమాస శ్రీకాంత్ గౌడ్

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 12 (జనం సాక్షి) : నిరుద్యోగ యువత ఆశయాల సాధనకు, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలంగాణ రక్షణ సేన వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నలమాస శ్రీకాంత్ గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా పోరాడిన తనకు యువత, నిరుద్యోగుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని తెలిపారు. సామాజిక న్యాయం, బహుజన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా తనకు ఒక్క అవకాశం కల్పించాలని పట్టభద్రులను విజ్ఞప్తి చేశారు.కాకతీయ విశ్వవిద్యా లయంలో విద్యుసభ్యసించి పీహెచ్‌డీ సాధించిన తాను ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చానని, పేదరికం నుంచి వచ్చిన వ్యక్తిగా సామాన్యులు, విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన బహుజన బిడ్డగా తనను ఆశీర్వదించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. గతంలో హామీలిచ్చి గెలిచిన కొందరు ప్రజాప్రతినిధులు పాలక పక్షాలకు అనుకూలంగా మారారని, తాను మాత్రం ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి పోరాడతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి వీర బిక్షపతి, జిల్లా అధ్యక్షుడు మాడిపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి మాడుల రాజిరెడ్డి, జిల్లా నాయకులు శ్రీశైలం, సుమన్ సుతేజ్ రవి, రాధాకృష్ణ రమాదేవి, రవికుమార్, సోల్తి కిషోర్, నిశాంత్ రావు, చిలుక ప్రవీణ్, విద్యార్థి నాయకులు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ ఆమ్లెట్‌గా కందిబండ!

- సొంత నిధులతో అభివృద్ధి పనులు.. 12వ వార్డు సభ్యుల ప్రత్యేక చొరవ!



ఆత్మకూర్,నవంబర్ 12 (జనం సాక్షి): కందిబండ గ్రామాన్ని ఆదర్శ ఆమ్లెట్ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా 12వ వార్డు సభ్యులు అర్షం రజిని-సతీష్ కుమార్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకా రం అందిస్తూ సొంత ఖర్చులతో పలు మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారు.హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కందిబండ (నీరుకుళ్ళ) గ్రామంలోని 12వ వార్డులో రూ.6 వేలతో చెత్త కుండీలు, రూ.40 వేలతో వీధి దీపాలు, రూ.12 వేలతో స్ట్రీమ్ లైట్లు, రూ.10 వేలతో రోడ్డుకు ఇరువైపులా కొబ్బరి మొక్కలు, రూ.3 వేలతో బస్‌స్టాప్ సూచికను ఏర్పాటు చేశారు.గ్రామంలో పరిశుభ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ చెత్తను చెత్త కుండీల్లోనే వేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వార్డు సభ్యులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ గౌడ్ , ఉపసర్పంచ్ కిన్నెర ప్రేమ్‌చంద్, ఇతర వార్డు సభ్యుల సహకారంతో డ్రైనేజీ పనులు చేపట్టారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.పరిశుభ్రత, పచ్చదనం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల భాగస్వామ్యంతో కందిబండను ఆదర్శ ఆమ్లెట్ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని 12వ వార్డు సభ్యులు అర్షం రజిని-సతీష్ కుమార్ తెలిపారు.